

మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన రాధాకృష్ణన్

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



సెంట్రల్ జైలులో లొంగిపోయిన ఎంపీ మిథున్ రెడ్డి


సంపుటి : 03 సంచిక : 212 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 12-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## నేపాల్‌లో భద్రతను ఆధీనంలోకి తీసుకున్న ఆర్మీ సైన్యం



నేపాల్ లో హింస చెలరేగిన క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. నేపాల్‌లో పూర్తి తమ ఆధినంలోకి తీసుకున్నట్లు రాత్రి సైన్యం ప్రకటించింది.

నేపాల్ లో హింస చెలరేగిన క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. నేపాల్‌లో పూర్తి తమ ఆధినంలోకి తీసుకున్నట్లు రాత్రి సైన్యం ప్రకటించింది. మిగతా 2లో

## రష్యా డ్రోన్లు కూల్చివేత

## - పొరుగు దేశం వరకూ విస్తరించిన భీకర యుద్ధం?

రష్యా-ఉక్రెయిన్ మధ్య సంవత్సరాల తరబడి హోరాహోరీగా యుద్ధం కొనసాగుతోంది.



రష్యా-ఉక్రెయిన్ మధ్య సంవత్సరాల తరబడి హోరాహోరీగా యుద్ధం కొనసాగుతోంది. 2022 ఫిబ్రవరి 24వ తేదీన ఆరంభమైన మిగతా 2లో

## అశ్వత్థామ హతః.. కుంజరః!

కురుక్షేత్ర యుద్ధంలో.. అశ్వత్థామ అనే ఏనుగు మరణిస్తుంది. అయితే.. ద్రోణాచార్యుడిని మట్టుబెట్టడానికి ఇదే మంచి తరుణమని శ్రీకృష్ణుడు భావిస్తాడు.



కురుక్షేత్ర యుద్ధంలో.. అశ్వత్థామ అనే ఏనుగు మరణిస్తుంది. అయితే.. ద్రోణాచార్యుడిని మట్టుబెట్టడానికి ఇదే మంచి తరుణమని శ్రీకృష్ణుడు భావిస్తాడు. మిగతా 2లో

## అన్నదాతల ఆగ్రహంలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం'



- అన్నదాతల ఆగ్రహంలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి,. కూటమి ప్రభుత్వంపై అన్నదాతలు మండిపోతున్నారని స్పష్టం చేశారు.
- 'రైతులకు ఉపయోగపడే ఒక మంచి పని కూడా చంద్రబాబు చేయలేదు.. మిగతా 2లో

## నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగువారు..

# క్షేమంగా తీసుకొస్తాం

### సురక్షితంగా వెనక్కి తీసుకురావడంపై మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి

### సచివాలయంలోని ఆర్టీజీఎస్ వేదికగా ప్రత్యేక వార్ రూమ్

### బాధితులతో వీడియోకాల్‌లో మాట్లాడిన మంత్రి

నేపాల్ లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆ దేశంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నడుం బిగించారు.

నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడంపైనే ప్రత్యేక దృష్టి సారించారు.

ఇందుకు సంబంధించి సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ ద్వారా పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు.

ఈ మేరకు ఆర్టీజీఎస్ సెంటర్ లో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగింది.

ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సప్ నెంబర్ ఏర్పాటుచేసి సంబంధిత మంత్రులు, శాఖల అధికారులతో మంత్రి సమన్వయం చేస్తున్నారు.

అధికారులు తక్షణమే ఆర్టీజీఎస్ కేంద్రానికి రావాలని ఇప్పటికే ఆదేశించారు.



నేపాల్ లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆ దేశంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి .మిగతా 2లో

## 15 నెలల్లోనే చెప్పింది చేశాం..

# చేసి చూపిస్తున్నాం



- అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే హామీలు నెరవేర్చామన్న కూటమి నేతలు
- పెన్షన్‌ను రూ.4 వేలకు, వికలాంగులకు రూ.15 వేలకు పెంచిన వైనం వెల్లడి
- ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తూ నిర్ణయం
- రాష్ట్రంలో రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని ప్రకటన. మిగతా 2లో

ఏపీ

## మాయ మాటలు నమ్మవద్దు: హైడ్రా



- ప్రైవేటు భూములకు సంబంధించిన వివాదాల జోలికి వెళ్లమని హైడ్రా మరో సారి స్పష్టం చేసింది.
- ఇదే సమయంలో చెరువులు, నాలాలు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరిగితే ఊరుకోదని తేల్చి చెప్పింది.
- తుక్కుగూడ మున్సిపాలిటీలోని వర్టెక్స్ రియల్ ఎస్టేట్ సంస్థకు - చైతన్య రెడ్డి అనే మహిళకి మధ్య ఉన్న వివాదం పూర్తిగా ప్రైవేటు వ్యవహారమని పేర్కొంది.. మిగతా 2లో

## యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



- కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన యూరియా ను రైతులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.
- రైతులు ఆ ధైర్య పడవద్దు అందరికీ యూరియాను అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ నిచ్చారు.
- జిల్లా కలెక్టర్లు ఏవోలతో సమావేశం నిర్వహించి రైతుల సంఖ్య భూముల వివరాలు తీసుకొని సరిపడా యూరియా అందే విధంగా ప్రణాళికతో ముందు సాగాలని సూచించారు.

కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన యూరియా ను రైతులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో .మిగతా 2లో

రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులకు కూడా...

శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతులు

105 యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థిక సాయంపై వినతి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసమే స్కూళ్లు అని వెల్లడి

గత ప్రభుత్వ అధిక వడ్డీ అప్పుల భారంపై కేంద్రానికి వివరణ

అప్పుల రీస్ట్రక్చరింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరిన సీఎం

భేటీలో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, అధికారులు

హైదరాబాద్ నగరానికి వెలుపల ఏర్పాటు చేయనున్న రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) పనుల ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర కేబినెట్ అనుమతి కోరారు.

ఆర్థిక, కేంద్ర కేబినెట్ అనుమతి త్వరగా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి 90శాతం భూసేకరణ పూర్తయిందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని తెలిపారు.

"డీపీఆర్ ప్రకారం ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగానికి అనుమతులు ఇప్పించాలి.

రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు

# ఆర్థిక సాయం అందించండి

### ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అనుమతివ్వండి

### అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ

### ఫ్యూచర్ సిటీ-అమరావతి-బందరు

### గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు అనుమతి ఇవ్వండి

హైదరాబాద్ నగరానికి వెలుపల ఏర్పాటు చేయనున్న రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) పనుల ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర కేబినెట్ అనుమతి కోరారు.ఆర్థిక, కేంద్ర కేబినెట్ అనుమతి త్వరగా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు.

·మిగతా 2లో



## ఆర్థిక ఇబ్బందులున్నా..

# సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం

### 15 నెలల్లోనే హామీలు నెరవేర్చాం

మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు అంటూ జగన్ పై సెటైర్లు

ప్రజా శ్రేయస్సు కోసం ఐక్యంగా పని చేస్తామన్న పవన్

ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.



ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన .మిగతా 2లో

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



వరద బాధితులకు ప్రధాని నరేంద్ర మోదీ భరోసా

హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లో పర్యటన

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే

తక్షణ సాయం కింద హిమాచల్‌కు రూ.1,500 కోట్లు, పంజాబ్‌కు రూ.1,600 కోట్లు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. నీట మునిగిన .మిగతా 2లో

## అది శ్రీవారి ఆలయమా?..

# టీవీ5 కార్యాలయమా?

### ప్రశ్నించి మాపై వ్యక్తిగత దాడికి దిగుతున్నారు.

బీఆర్ నాయుడు టీటీడీ ఛైర్మన్ పదవి చేపట్టినప్పటి నుంచి అన్నీ వివాదాలే నెలకొంటున్నాయని.. తప్పులను ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులకు దిగుతున్నారని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు.

టీడీపీ ఛైర్మన్ బీఆర్ నాయుడు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అనునిత్యం ఏదో ఒకటి అపచారం జరుగుతున్నాయి.



బీఆర్ నాయుడు టీటీడీ ఛైర్మన్ పదవి చేపట్టినప్పటి నుంచి అన్నీ వివాదాలే నెలకొంటున్నాయని.. తప్పులను ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులకు దిగుతున్నారని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత .మిగతా 2లో

## నేపాల్‌లో భద్రతను ఆధీనంలోకి తీసుకున్న ఆర్మీ సైన్యం

ఈ క్రమంలో నేపాల్‌లో క్రమంగా సాధారణ పరిస్థితులు తిరిగి వస్తున్నాయి. పూర్తిగా సైన్యం రంగంలోకి దిగడంతో బుధవారం తెల్లవారుజాము నుండి ఖాట్మండు, ఇతర నగరాల్లో సైనిక దళాలు మోహరించాయి. నిర్బంధ ఆదేశాలను అమలు చేయడం, ప్రశాంతతను పునరుద్ధరించడం జరుగుతుందని ఆర్మీ అధికారి ప్రకటించారు. ఈ క్రమంలో ఒక ప్రకటనలో.. "క్లిష్ట పరిస్థితిని ఆసరాగా తీసుకుని "సాధారణ పౌరులకు, ప్రజా ఆస్తులకు తీవ్ర నష్టం" కలిగిస్తున్న కొన్ని సమూహాల చర్యలపై సైన్యం ఆందోళన వ్యక్తం చేసింది.

## రష్యా డ్రోన్లు కూల్చివేత
## - పొరుగు దేశం వరకూ విస్తరించిన భీకర యుద్ధం?

ఈ యుద్ధానికి అంతం అనేది ఉండట్లేదు.ఇన్ని రోజులుగా నిరాటంకంగా ఈ రెండు దేశాలు పరస్పరం దాడులు చేసుకుంటూనే వస్తోన్నాయి. నువ్వా-నేనా అన్నట్లు సాగుతున్న ఈ పోరులో ఉక్రెయిన్‌లోని పలు నగరాలు ధ్వంసం అయ్యాయి. ఈ యుద్ధంలో వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. భారీ స్థాయిలో ఆస్తినష్టం సంభవించింది.ఈయుద్ధానికి ఏ దేశం కూడా వెనక్కి తగ్గట్లేదు. ఇప్పటికే ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలోని పలు నగరాలు నేలమట్టం అయ్యాయి. వాటిన్నింటినీ రష్యా సైనిక బలగాలు తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. రష్యా సైన్యానికి అంతే తెలిగ్గా తలపడుతోంది ఉక్రెయిన్. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా సహా యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు అందిస్తోన్న అత్యాధునిక ఆయుధాలు, యుద్ధ సామాగ్రితో రష్యా దూకుడుకు అడ్డుకట్ట వేయగలుగుతోంది. రష్యా ఆధీనంలో ఉన్న కొన్ని కీలక నగరాలను సైతం విడిపించుకోగలిగింది.ఈ యుద్ధం మరింత విస్తరించినట్లే కనిపిస్తోంది. పోలెండ్ గగనతలంలోకి రష్యా డ్రోన్స్, వార్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రవేశించడమే దీనికి నిదర్శనం.

## అశ్వత్థామ హతః.. కుంజరః!

ఆయన సూచన మేరకు అశ్వత్థామ హతః అని గట్టిగా.. కుంజరః(ఏనుగు)అని ధర్మరాజు నెమ్మదిగా విలపిస్తాడు. తన కుమారుడే చనిపోయాడని భావించి యుద్ధాన్ని వదిలిపెట్టి ధ్యానంలోకి వెళ్లాడు ద్రోణుడు. అదను కోసం ఎదురు చూస్తున్న దృష్టద్యుమ్నుడు (ద్రుపదరాజు కొడుకు) ద్రోణుణ్ని హతమారుస్తాడు. అమెరికా మిత్రదేశం ఖతార్ విషయంలోనూ ట్రంప్ ఇదే తరహా స్ట్రాటజీ ఫాలో అయ్యారా? అనే చర్చ నడుస్తోంది ఇప్పుడు.. 2025 సెప్టెంబర్ 9న.. ఇజ్రాయెల్ సైన్యం ఖతార్ రాజధాని దోహాపై వైమానిక దాడులు జరిపింది. హమాస్ నేతలే లక్ష్యంగా ఈ దాడి జరిపినట్లు ఆ దేశ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు స్పష్టమైన ప్రకటన చేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకరమైన ఘటన అని అభివర్ణించారు.

## అన్నదాతల ఆగ్రహంలో
## కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం'

అన్నదాతల ఆగ్రహంలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు వైఎస్సార్సీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి.. కూటమి ప్రభుత్వంపై అన్నదాతలు మండిపోతున్నారని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన లేళ్ల అప్పిరెడ్డి.. 'రైతులకు ఉపయోగపడే ఒక మంచి పని కూడా చంద్రబాబు చేయలేదు. సహజానికి అన్నం పెట్టే రైతన్న సంతోషంగా లేదు. రైతులు ఉసురు తగిలిన ప్రభుత్వాలు ఉండవు. కూటమి ప్రభుత్వం కుట్రలు, నోటీసులు రైతన్నలను ఆపలేవు. కూటమి ప్రభుత్వ సమీక్షలు ఎవరి ప్రయోజనాల కోసం?, లక్షలాది మంది రైతన్నలు రోడ్డెక్కారు. టీడీపీ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా అమ్ముకుంటున్నారు. అన్నదాత పోరు సక్సెస్ అయింది. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమే. రాష్ట్రంలో 74 ప్రాంతాల్లో చేసిన నిరసన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. చంద్రబాబు రైతు వ్యతిరేకి. ఆయనకు వ్యవసాయం ఎప్పుడూ చిన్నచూపే. అందుకే వ్యవసాయం దండగ అని నిస్సిగ్గుగా మాట్లాడారు. రోడ్డు మీదకు వస్తే రైతుల కష్టాలు కనపడతాయి నిజంగా రైతులకు కష్టాలు లేకపోతే కేంద్రంతో ఎందుకు మాట్లాడలేదు?, 4 సార్లు సీఎం అని చెప్పుకునే చంద్రబాబు ఏనాడైనా రైతులు మేలు కోసం పని చేశారా?, ఈ 15 నెలల్లో రాష్ట్రంలో ఏ పంట సాగు చేసిన రైతయినా ప్రశాంతంగా ఉన్నాడా?', చంద్రబాబు వలన రైతులకు రూపాయి ప్రయోజనం కూడా లేదు.

## 15 నెలల్లోనే చెప్పింది చేశాం.. చేసి చూపిస్తున్నాం

అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెల వ్యవధిలోనే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి చూపించామని కూటమి ప్రభుత్వ నేతలు స్పష్టం చేశారు. అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' బహిరంగ సభలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. చెప్పిన హామీలతో పాటు చెప్పని సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పెన్షన్లను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచిందని, వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000 నుంచి రూ.15,000కు పెంచిందని బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు గోరంట్ల మోహన్ సాయి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారంతో అమరావతితో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు.ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని నిర్ణయించడం చరిత్రాత్మకమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.

## మాయ మాటలు నమ్మవద్దు: హైడ్రా

ప్రైవేటు భూములకు సంబంధించిన వివాదాల జోలికి వెళ్లమని హైడ్రా మరో సారి స్పష్టం చేసింది. ఇదే సమయంలో చెరువులు, నాలాలు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరిగితే ఊరుకోదని తేల్చి చెప్పింది.తుక్కుగూడ మున్సిపాలిటీలోని వర్టెక్స్ రియల్ ఎస్టేట్ సంస్థకు - చైతన్య రెడ్డి అనే మహిళకి మధ్య ఉన్న వివాదం పూర్తిగా ప్రైవేటు వ్యవహారమని పేర్కొంది. దీని సంబంధించి అందిన ఫిర్యాదు నేపథ్యంలో ఇరుపక్షాలను ఎదురెదురుగా పెట్టి ఎంతో పారదర్శకంగా హైడ్రా విచారించింది. ఇద్దరి మధ్య ఉన్న భూ తగాదాలో హైడ్రా తల దూర్చదని హైడ్రా స్పష్టం చేసింది. సూరం చెరువులో వర్టెక్స్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపడితే వాటిని హైడ్రా కూల్చి వేసింది.కొత్తకుంట చెరువులో వర్టెక్స్ సంస్థ మట్టి పోయడాన్ని హైడ్రా సీరియస్‌గా పరిగణించింది. ఈమేరకు వర్టెక్స్‌పై రెండు కేసులు కూడా నమోదు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే.. హైకోర్టు బార్ కౌన్సిల్ నుంచి తొలగించబడి.. సాంకేతిక కారణాలతో స్టే తెచ్చుకున్న సుంకరి నరేష్ లేనిపోని ఆరోపణలు చేస్తూ ఆ విషయాలన్నీ హైడ్రాకు ఆపాదించడాన్ని హైడ్రా ఖండించింది. చైతన్యరెడ్డి పేర్కొన్న విధంగా .. ఆమెకు చెందిన భూమిలోంచి వర్టెక్స్ సంస్థ రహదారి వేసిన వివాదంలో.. ఆ ఇరువురే తేల్చుకోవాలి. ఈ విషయమై చైతన్య రెడ్డి ఇదివరకే పోలీసు స్టేషన్‌లో వర్టెక్స్‌పై కేసు కూడా పెట్టారు. న్యాయం కోసం కోర్టును కూడా ఆశ్రయించవచ్చు.

## యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ...రైతులు ఆ ధైర్య పడవద్దు అందరికీ యూరియాను అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ నిచ్చారు. జిల్లా కలెక్టర్లు ఏవోలతో సమావేశం నిర్వహించి రైతుల సంఖ్య భూముల వివరాలు తీసుకొని సరిపడా యూరియా అందే విధంగా ప్రణాళికతో ముందు సాగాలని సూచించారు. సెప్టెంబర్ 17 ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవాపక్ష్ పేరిట 15 రోజుల పాటు మొక్కలు నాటడం, రక్తదాన, అన్నదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ పాలనలో దేశంలోని 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి బయటపడ్డరాని అంతర్జాతీయ సంస్థలు వెల్లడించాయన్నారు.ప్రధాని మోడీ అధికారం చేపట్టినప్పుడు 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ నేడు 3వ స్థానానికి చేరిందన్నారు.

## మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన రాధాకృష్ణన్

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ఉపరాష్ట్రపతిగా నూతన బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.రాధాకృష్ణన్ రాజీనామాతో ఖాళీ అయిన మహారాష్ట్ర గవర్నర్ పదవికి తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర బాధ్యతలను అదనంగా అప్పగిస్తూ రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 752 ఓట్లకు గాను ఆయనకు 452 ఓట్లు లభించాయి.మహారాష్ట్ర రాజ్ భవన్‌లో రాధాకృష్ణన్‌కు నిన్న సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజీపడని జాతీయవాదినని స్పష్టం చేశారు. గవర్నర్‌గా కొనసాగిన 13 నెలల కాలాన్ని ప్రజాజీవితంలో సంతోషకరమైన సమయంగా అభివర్ణించారు. పరిపాలనాపరంగా, రాజకీయంగా మహారాష్ట్ర తనకు ఎంతో నేర్పిందని ఆయన అన్నారు.

## సెంట్రల్ జైలులో లొంగిపోయిన ఎంపీ మిథున్ రెడ్డి

రాజమండ్రి సెంట్రల్ జైలులో ఎంపీ మిథున్ రెడ్డి లొంగిపోయారు. లిక్కర్ స్కాం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనకు రెండు రోజుల క్రితం విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.దీంతో మిథున్ రెడ్డి ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఈ బెయిల్ గడువు నిన్నటితో ముగిసిపోయింది. దీంతో ఆయన మళ్లీ జైలుకు వెళ్లారు.కాగా రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనకు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోర్టు కల్పించింది. ఈ మేరకు 5 రోజుల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కోర్టు ఇచ్చిన గడువు ముగియడంతో రాజమండ్రి సెంట్రల్ జైలులో మిథున్ రెడ్డి లొంగిపోయారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించండి

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి 90శాతం భూసేకరణ పూర్తయిందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని తెలిపారు. "డీపీఆర్ ప్రకారం ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అనుమతులు ఇప్పించాలి. మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించాలి. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బందరు పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలి. అమరావతి మీదుగా బందరు పోర్టుకు 12 వరుసల రోడ్డు మంజూరు చేయాలి" అని సీఎం కోరారు.కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్యా పథకాలకు కేంద్ర సహకారం కోరుతూ ఆయన రెండు కీలక ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.గత ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో విచక్షణారహితంగా అధిక వడ్డీలకు చేసిన అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెనుభారంగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ అధిక వడ్డీల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ప్రస్తుతం ఉన్న అప్పులను రీస్ట్రక్చరింగ్ (పునర్వ్యవస్థీకరణ) చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించి, రాష్ట్రానికి సహకరించాలని కోరారు.అదేవిధంగా, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో 'యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల'ను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందించాలని నిర్మలా సీతారామన్‌ను ఆయన అభ్యర్థించారు. ఈ రెండు అంశాలపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు సమావేశం అనంతరం సీఎం పేర్కొన్నారు.అణచివేత.. దమనకాండలపై ఎగురవేసిన ధిక్కార పతాక చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సీఎం ఢిల్లీలోని ఆయన నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ మోగించిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. సమ్మక్క.. సారక్క.. చాకలి ఐలమ్మల స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో రహదారి నెట్‌వర్క్ విస్తరణ, విద్యాభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర మంత్రులు నితిన్‌గడ్కరీ, నిర్మలా సీతారామన్‌ను మంగళవారం ఆయన వేర్వేరుగా కలిసి ఈ అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. హైదరాబాద్ సమీపంలోని 'భారత్ ఫ్యూచర్ సిటీ'నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మీదుగా బందరు ఓడరేవు వరకు 12 వరుసల రహదారి నిర్మించాలని నితిన్ గడ్కరీని కోరారు. ఈ ప్రతిపాదిత మార్గంలో 118 కిలోమీటర్లు తెలంగాణ పరిధిలో ఉంటుందని సీఎం వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) పనులను వేగవంతం చేయాలని కోరారు.

శ్రీశైలానికి ఎలివేటెడ్ కారిడార్ నిర్మించండి

హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి వెళ్లే మార్గంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో వన్యప్రాణులకు ఇబ్బంది కలగకుండా మన్ననూర్%-%శ్రీశైలం మధ్య నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సీఎం రేవంత్ ప్రతిపాదించారు. దీనితో పాటు రావిర్యాల%-%ఆమన్‌గల్%-%మన్ననూర్ మార్గాన్ని నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిగా, రద్దీ అధికంగా ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా హైదరాబాద్%-%మంచిర్యాల మధ్య కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారిని మంజూరు చేయాలని కోరారు. సీఎం విజ్ఞప్తులపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ఐఎఫ్ కింద ప్రతిపాదించిన రూ.868 కోట్ల పనులకు వారంలోగా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. బందరు పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ రహదారిపై ఈ నెల 22న హైదరాబాద్‌లో ఎన్‌హెచ్, ఎన్‌హెచ్ఏఐ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

రూ.30 వేల కోట్లతో విద్యా ప్రణాళిక

తెలంగాణలో విద్యా రంగాన్ని సమూలంగా మార్చేందుకు తమ ప్రభుత్వం రూ.30 వేల కోట్లతో ప్రణాళిక రూపొందించిందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్ కార్యాలయంలో ఆమెను కలిసి.. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ఉద్దేశించిన రూ.30 వేల కోట్ల ప్రణాళికకు అనుమతులివ్వాలని కోరారు. 105 నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది చొప్పున సుమారు 2.70 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. ఈ స్కూళ్లకు రూ.21 వేల కోట్లు, ఇతర ఉన్నత విద్యాసంస్థల అభివృద్ధికి రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు చెప్పారు.

# నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగువారు.. క్షేమంగా తీసుకొస్తాం

నారా లోకేష్ నడుం బిగించారు. ఇందుకోసం అనంతపురంలో జరగనున్న సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమాన్ని మంత్రి రద్దు చేసుకున్నారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడంపైనే ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు సంబంధించి సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ ద్వారా పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు. ఈ మేరకు ఆర్టీజీఎస్ సెంటర్ లో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగువారి వివరాలు సేకరించి తక్షణమే వారిని రాష్ట్రానికి తీసుకురావడంపై కార్యాచరణ ప్రారంభించారు.నేపాల్ లో ఇప్పటివరకు అందిన అధికారిక సమాచారం ప్రకారం 215 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వీరంతా నేపాల్ లోని నాలుగు ప్రాంతాల్లో ఉన్నారు. బఫాల్ లో చిక్కుకున్న 27 మంది శ్రీధరాచార్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. నేపాల్ లోని భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవకు పరిస్థితిని వివరించి ఇప్పటికే ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేయడం జరిగింది. తెలుగు ప్రజల భద్రతే ప్రాధాన్యంగా మంత్రి నారా లోకేష్ కేంద్ర ఏజెన్సీలు, భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేయడం జరుగుతోంది. నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారిలో భరోసా నింపారు.గత రెండు రోజులుగా భారత సమీప దేశం అయిన నేపాల్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. అధికార ప్రభుత్వ నిర్ణయాలు, అంతులేని అవినీతిపై ఒక్కసారిగా ప్రజలు, యువత పెద్ద ఎత్తున నిరసనలు చేస్తున్నారు.దీంతో నేపాల్ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితిలోకి వచ్చింది. ఇప్పటికే నేపాల్ మంత్రులు, ప్రధాని, అధ్యక్షుడు తమ పదవులకు రాజీనామా చేశారు. అయినప్పటికి నిరసనలు ఆగడం లేదు. దీంతో నేపాల్ లో ఉన్న భారతీయుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. అధికంగా ఉన్నట్లు ఆయన దృష్టికి వచ్చింది. దీంతో వారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడంపై లోకేష్ దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఇప్పటికే నేపాల్ పరిస్థితులపై ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేయించారు. మరికొద్ది సేపట్లో మంత్రులు, అధికారులతో లోకేష్ సమన్వయం చేయనున్నట్లు తెలుస్తుంది. నేపాల్ లో చిక్కుకున్న వారి వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వం సహకారంతో తక్షణమే వారిని రాష్ట్రానికి తీసుకురావడానికి స్వయంగా మంత్రి లోకేష్ రంగంలోకి దిగారు. ఈ మేరకు అధికారులు ఉదయం 10 గంటల లోపు ఆర్టీజీఎస్ సెంటర్‌కు రావాలని ఆదేశాలు జారీ చేశారు. కాల్‌సెంటర్, వాట్సాప్ నెంబర్ ఏర్పాటు చేసి.. పరిస్థితిని మంత్రి లోకేష్ సమీక్షించనున్నట్లు తెలుస్తుంది.సమీక్ష సందర్భంగా నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి నారా లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన సూర్యప్రభతో మాట్లాడిన మంత్రి లోకేష్.. నేపాల్ లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారని, అక్కడ అందబాటులో ఉన్న సౌకర్యాలపై మంత్రి వాకబు చేశారు. తాము ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి నేపాల్ లో చిక్కుకుపోయామని, ప్రస్తుతం ఓ హోటల్ లో సురక్షితంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మీరు ఎక్కడైతే ఉన్నారో అక్కడే ఉండాలని, బయటకు రావొద్దని, ప్రతి రెండు గంటలకు అధికారులు మీతో సంప్రదిస్తారని భరోసా ఇచ్చారు. కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక విమానాల ద్వారా రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని వారిలో ధైర్యం నింపారు.

హెల్ప్ లైన్ నెంబర్లు..

నేపాల్ లో ఉన్న భారతీయుల కొరకు భారత రాయబార కార్యాలయం (ఖాట్మండు), రాష్ట్ర ప్రభుత్వాల హెల్ప్ లైన్ నెంబర్లు ప్రకటించింది.నేపాల్ లో ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నేపాల్ లో ఉన్న భారతీయుల సహాయార్థం భారత రాయబార కార్యాలయం (ఖాట్మండు): 977 - 980 860 2881? / 977 - 981 032 6134 ఈ నెంబర్లకు సాధారణ కాల్స్ తో పాటు వాట్సాప్ లో కూడా సంప్రదించవచ్చని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు నేపాల్ లో చిక్కుకుపోయి ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ఢిల్లీలోని ఏపీ భవన్ : 91 9818395787, రియల్ టైమ్ గవర్నెన్స్: 08632381000, EXT : 8001, 8005 మరియు APNRTS 24/7 హెల్ప్ లైన్ నంబర్లు: 0863 2340678, వాట్సాప్: 91 8500027678, ఇమెయిల్: helpline@apnrts.com మరియు info@apnrts.com, లనైనా సంప్రదించగలరు.

# ఆర్థిక ఇబ్బందులున్నా.. సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం

'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. "ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాం"అని తెలిపారు.రాయలసీమ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతపురం లో నిర్వహించిన సూపర్ 6... సూపర్ హిట్ సభలో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా రాయలసీమ ప్రస్తావన తీసుకొచ్చారు. రాయలసీమను అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పారు. కూటమి నాయకులంగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు పీడుస్తున్నాయని, అయినా సరే సూపర్ 6 హామీలను నెరవేర్చామని తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా కల్పించామని చెప్పారు. ఒకే రోజులో గ్రామ సభలు నిర్వహించామని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి సైతం శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను అదుపులో ఉంచామన్నారు. చట్ట పరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.తాము నిర్వహించింది రాజకీయ సభ కాదని, 15 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల హామీలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాలను మార్చే ప్రభుత్వమని, సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదని, అదొక బాధ్యత అని అన్నారు.గత ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలుపెట్టి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, పెట్టుబడులను తరిమేసిందని చంద్రబాబు విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక, పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చేందుకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామని తెలిపారు. "నాడు పెన్షన్ల పెంపు అసాధ్యమన్నారు, తల్లికి వందనం పథకాన్ని ట్రోల్ చేశారు, ఉచిత బస్సు ప్రయాణం అసాధ్యమని హేళన చేశారు. కానీ, కూటమి ప్రభుత్వం వాటన్నింటినీ సుసాధ్యం చేసి చూపించింది" అని ఆయన గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం, అన్ని వర్గాల ప్రభుత్వం, అందరి జీవితాలు మార్చే ప్రభుత్వం అని ముఖ్యమంత్రి అన్నారు. "ప్రధాని మోదీ దసరాకు కానుక ఇస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. ధరలను తగ్గిస్తున్నారు. పన్నులను తగ్గించడం వంటి మంచి నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీని అభినందించాలి. యూనివర్సల్ హెల్త్ స్కీం తెచ్చాం. దీంతో పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయి" అని చెప్పారు."మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు... నేనేదో పొడిచేశానని మాట్లాడుతున్నాడు" అంటూ జగన్ ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. భూమి ఇచ్చినంత మాత్రాన మెడికల్ కాలేజీ అయిపోదని... రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అని అన్నారు. ఫౌండేషన్ వేసి, రిబ్బన్ కట్ చేసి, ఏదో చేశానని చెప్పుకుంటున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రండి... మెడికల్ కాలేజీలపై చర్చిద్దామని సవాల్ విసిరారు.ఇదే సమయంలో, నేపాల్‌లో ఆందోళనల కారణంగా చిక్కుకుపోయిన 200 మంది తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చే బాధ్యతను మంత్రి నారా లోకేశ్ కు అప్పగించినట్లు సీఎం వెల్లడించారు.

# అది శ్రీవారి ఆలయమా?.. టీవీ5 కార్యాలయమా?

భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ ఛైర్మన్ బీఆర్ నాయుడు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అనునిత్యం ఏదో ఒకటి అపచారం జరుగుతున్నాయి. ప్రశ్నించి మాపై వ్యక్తిగత దాడికి దిగుతున్నారు. చంద్ర గ్రహణం రోజున మహాద్వారం మూసి వేసిన తర్వాత ఇత్తడి గ్రిల్ గేటు తాళాలు వేస్తున్నారు. టీవీ5 శ్రీవారి ఆలయమా..టీవీ5 కార్యాలయమా?.బీఆర్ నాయుడు సైన్యంలో ఒకరు తాళం వేస్తున్నారు. ఇది దేనికి సంకేతం.ఇది చాలా తప్పిదం. బోర్డు సభ్యుడు మహాద్వారం వద్ద పెద్ద గొడవ జరిగింది.మీ సైన్యంలో ముఖ్యుడు శ్రీవారి ఆలయంలో కులశేఖర పడి వద్ద ఆలయ డిప్యూటి ఈవో పని చేస్తున్నాడనే ఫిర్యాదులందాయి. టీడీపీ కార్యకర్తగా టీవీ5 ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. బీఆర్ నాయుడు ఉన్నారనే ధైర్యంతో ఈ బరితెగింపు బయటపడింది. ఆలయం లోపల మరోముఖ్యుడు చేస్తున్నవి బయటకు రాలేదు.శ్రీవారి కల్యాణాలు జరపాలని తెలుగు అసోసియేషన్ జర్మనీ వాళ్ళు తరపున రవి కుమార్ వేమూరి కోరారు. సెప్టెంబర్ ఆరు నుంచి 16 చోట్ల శ్రీవారి కల్యాణాలు జరపాలని కోరారు. బీఆర్ నాయుడు తన బలంతో ఒకే చేశారు..ప్రొసీడింగ్స్ ఇచ్చారు. శ్రీవారి కల్యాణాలు మొట్ట మొదటిగా మా హయంలో సూళ్లూరుపేట దళితవాడలో ప్రారంభించాం. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా , ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయి.శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవాలు హాంబర్గ్‌లో కళ్యాణోత్సవాలుకు టికెట్ ధర 116 యూరోలు , జంటగా కల్యాణోత్సవం 81 యూరోలు, విశేష కళ్యాణానికి 515 యూరోలు పేరుతో టికెట్లు పెట్టడం జరిగింది. టీడీపీ ఎన్నికల ఫండ్స్ ఇచ్చిన వారికి సంపాదించుకోవడానికి అవకాశం ఇచ్చారా..? టీటీడీ ఛైర్మన్ బీఆర్‌నాయుడు అనుమతితో జరుగుతోంది. ధనవంతులు ఇళ్లలో లక్ష్మి పూజలు మీ అనుగ్రహంతోనే జరుగుతున్నాయి. మీరు చేసిన బ్లాక్ మెయిల్ చేసినవి ఒక్కొక్కటి బయటకు తీస్తున్నాం. మీరు చేస్తున్న అవినీతిపై మా పోరాటం కొనసాగుతుంది' అని స్పష్టం చేశారు. నివేదిక-2023 ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రకారం, జాతీయ స్థాయిలో శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి జననాలకు 25గా ఉండగా, తెలంగాణలో అది కేవలం 18గా నమోదైంది.తాజా నివేదిక ప్రకారం, 2013లో దేశవ్యాప్తంగా 40గా ఉన్న శిశు మరణాల రేటు, 2023 నాటికి 25కు తగ్గింది. ఇదే సమయంలో తెలంగాణలో సాధించిన ప్రగతి జాతీయ సగటును మించి ఉండటం గమనార్హం. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ రేటు 44 నుంచి 28కి తగ్గితే, పట్టణ ప్రాంతాల్లో 27 నుంచి 18కి పడిపోయింది. రాష్ట్రంలో సాధించిన ఈ అద్భుత ప్రగతిపై బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు.ఈ విజయంపై (ట్విట్టర్) వేదికగా స్పందించిన హరీశ్ రావు, ఇది కేసీఆర్ దార్శనిక పాలనకు నిదర్శనమని కొనియాడారు. "2011-13లో తెలంగాణలో శిశు మరణాల రేటు 41.2గా ఉండేది. 2021-23 నాటికి అది 18కి తగ్గింది. అంటే చారిత్రాత్మకమైన 52 శాతం తగ్గుదల నమోదైంది. ఇది మాయాజాలం కాదు, కేవలం కేసీఆర్ దూరదృష్టి మాత్రమే," అని ఆయన పేర్కొన్నారు.

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

పంట పొలాలు, ధ్వంసమైన ఇళ్లు, రహదారులను స్వయంగా పరిశీలించారు. బాధితులతో మాట్లాడారు. భారీ వర్షాలు, వరదలకు తోడు కొండచరియలు విరిగిపడడంతో తీవ్రంగా నష్టపోయిన హిమాచల్ ప్రదేశ్‌కు తక్షణ సాయం కింద రూ.1,500 కోట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. వరదల్లో మృతిచెందినవారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇస్తామని వెల్లడించారు.హిమాచల్ ప్రదేశ్‌లో ఏరియల్ సర్వే అనంతరం కాంగ్రా పట్టణంలో ప్రధాని మోదీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయ పునరావాస చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖూ పాల్గొన్నారు. వరద బాధితులు సైతం హాజరై తమ గోడు వినిపించారు. తమను ఆదుకోవాలని ప్రధాని మోదీని వేడుకున్నారు. కచ్చితంగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. వరదల్లో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ధ్వంసమైన ఇళ్లను ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పునర్నిర్మించాలని సూచించారు. రాష్ట్రంలో ఈ ఏడాది జూన్ 20 నుంచి సెప్టెంబర్ 8 దాకా వరదలు, కొండచరియల కారణంగా ఏకంగా 370 మంది మృతిచెందారు. ప్రధాని మోదీ హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటన అనంతరం పంజాబ్‌కు చేరుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు. బాధితులను కలిసి మాట్లాడారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతోనూ మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు. గురుదాస్‌పూర్‌లో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. పంజాబ్‌కు తక్షణ సాయం కింద రూ.1,600 కోట్లు అందజేస్తామని ప్రకటించారు. భారీ వర్షాలతోపాటు సట్లెజ్, బియాస్, రావి నదులు ఉప్పొంగి ప్రవహించడంతో పంజాబ్‌లో భారీ నష్టం వాటిల్లింది. 51 మంది మరణించారు. 1.84 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. రూ.13,000 కోట్ల నష్టం జరిగినట్లు ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. రూ.20,000 కోట్ల సహాయ ప్యాకేజీ ప్రకటించాలని ప్రధాని మోదీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది.

అఖండ భూమి
శుక్రవారం 12-09-2025

## ఘనంగా గోకవరం ఐటీడీపీ చాంపియన్ మింది నరేంద్ర జన్మదిన వేడుకలు




**గోకవరం, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం ఐటీడీపీ చాంపియన్ మింది నరేంద్ర పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, యువనాయకుడు జ్యోతుల అనీష్ నెహ్రూ పాల్గొని కేక్ కట్ చేసి మింది నరేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేకంగా ఆశీస్సులు అందజేస్తూ ఆయన భవిష్యత్తు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మింది నరేంద్ర మాట్లాడుతూ "నా జన్మదినాన్ని మా ఆరాధ్య నాయకులు, నా ప్రేరణగా నిలిచిన జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, జ్యోతుల అనీష్ నెహ్రూ ల సమక్షంలో జరుపుకోవడం నాకు పూర్వజన్మ సుకృతం. వారి ఆశీస్సులు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉంది" అని భావోద్వేగంగా తెలిపారు. వేడుకలో బోదిరెడ్డి చక్రి, సావాడ దీపు తదితరులు పాల్గొని నరేంద్రకు శుభాకాంక్షలు అందించారు.

## జగన్మోహన్ రెడ్డి దృష్టికి పేట మైనార్టీల సమస్యలు




**చిలకలూరిపేట సెప్టెంబర్ 11( అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి విడుదల రజిని తో తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి ముస్లిం మైనార్టీ సమస్యలు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన చిలకలూరిపేట పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు జమీర్, పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షులు హమద్ (గౌరా) ఈ అవకాశం కల్పించిన విడదల రజినికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీ ప్రజలకు అన్ని విధాలుగా అండగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని కొనియాడారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ముస్లిం మైనార్టీలకు ముఖ్యంగా ఇమామ్ మౌజన్ లకు రావలసిన గౌరవ వేతనం చెల్లించలేదని,నూతన పించన్లు ఇవ్వక పోగ ఇస్తున్న పింఛన్ల విషయంలో కూడా గందరగోళం నెలకొని ఉందని సదరన్ సర్టిఫికెట్లు తీసుకురావాలని అధికారులు నోటీసులు ఇస్తున్నారు తిరిగి మరల ఇప్పుడు అవసరం లేదు మేము మళ్ళీ చెపుతామంటూ అధికారులు అంటున్నారనీ. ఈ విధముగా పించన్లు తీసుకునే సమయంలో ఇటువంటి గందరగోళం నెలకొనడంతో అనారోగ్య కారణాలతో పించన్లు తీసుకుంటున్న వారిలో ఆందోళన చెందు తున్నారని,తల్లికి వందనం డబ్బులు కూడా చాలా మందికి పడలేదని జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తెలిపారు

## కేజీబీవీ బాలికా విద్యాలయం లో 262 మంది విద్యార్థులుకు కంటి పరీక్షలు



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గురువారం యర్రగొండపాలెం కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం లో జాతీయ ఆంధత్వ నివారణ కార్యక్రమం లో భాగంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ సాదం. తిరుమల దేవి పర్యవేక్షణ లో యర్రగొండపాలెం ఆప్తాల్మిక్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 262 మంది విద్యార్థులుకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అన్నీ అవయవాలలో నేత్రాలు ప్రధానం కాబట్టి ప్రతి ఒక్కరూ కళ్ళను జాగ్రత్త కాపాడుకోవాలని తెలిపారు. కంటి చూపుకు ఆకుకూరలు,కూరగాయలు ఆహారంగా తీసుకోవాలన్నారు. కళ్ళలో నలకలు పడినప్పుడు కళ్ళను నలపరాదని, చల్లని నీటితో కడగాలని, దుమ్ము, ధూళి పడకుండా చూసుకోవాలని, వెంటనే వైద్యులను సంప్రదించి కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ ఉపాధ్యాయ సిబ్బంది సునంద, జ్యోతి ఫ్లారెన్స్, మస్తాన్ బీ మేరీ సుజాత, సక్కుబాయి గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం మండలంలో ఆది కర్మయోగి అభియాన్ పందిరి మామిడి గ్రామంలో అభివృద్ధి తీర్మానాలు, స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ




**రంపచోడవరం, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆది కర్మయోగి అభియాన్" కార్యక్రమం కింద రంపచోడవరం మండలం రంప గ్రామపంచాయతీ పరిధిలోని పందిరి మామిడి గ్రామంలో ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలను గుర్తించి, ప్రజలకు ఉపయోగపడే తీర్మానాలు చేయడమే కాకుండా, గ్రామ ప్రజలకు స్మార్ట్ రైస్ కార్డులు కూడా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి , సర్పంచ్ చదల దేవి, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొని, గ్రామ అభివృద్ధి కోసం అనేక సూచనలు చేశారు. ముఖ్యంగా రహదారి మరమ్మతులు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీతో ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని, పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా చేరుతాయని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ సదుపాయానికి ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని యువత, మహిళలు కూడా ఈ సమావేశంలో చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయడం విశేషం. కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా కొనసాగింది.

## పేదలకు మెరుగైన ఉచితవైద్యం అందడం జగన్ కు ఇష్టంలేదు : ప్రత్తిపాటి




**చిలకలూరిపేట సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని పేదలకు మెరుగైన ఉచిత వైద్యసేవలు అందడం జగన్ కు ఇష్టంలేదని, అందుకే ప్రభుత్వం త్వరగా పూర్తిచేయాలనుకుంటున్న మెడికల్ కాలేజీ నిర్మాణపనుల్ని అడ్డుకుంటామని, కాంట్రాక్టులు పొందినవారి టెండర్లు రద్దుచేస్తామని జగన్ బెదిరిస్తున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి చెప్పారు. గురువారం ఆయన తన నివాసంలో నాదెండ్ల, యడ్లపాడు మండలాల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు రూ.25లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి వర్గాల ఆరోగ్యరక్షణ కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలోనే సంజీవని పథకాన్ని తీసుకురాబోతున్నారని చెప్పారు. ఇప్పటికే కూటమిప్రభుత్వం పేదలకు రూ.2.50లక్షలవరకు ఉచిత వైద్యసేవలు అందుబాటులోకి తీసకొచ్చిందని, త్వరలోనే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ రూ.25లక్షల ఉచిత ఆరోగ్య బీమా అమలు చేయనుందన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పీపీపీ విధానం తనకు ఎందుకు నచ్చలేదో జగన్ సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. పీపీపీ విధానమంటే గతంలో తాను అవలంభించిన డీబీటీ విధానంలా అవినీతికి ఆస్కారం ఉండేది కాదనే నిజాన్ని జగన్ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు నల్లమోతు హరిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, వీర రెడ్డి, తుపాకుల అప్పారావు, మల్లవరపు జయప్రసాద్, పోపురి వెంకట రత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతుల కోసం ఎరువుల పంపిణీ తామరపల్లి పంచాయతీ లో సర్పంచ్, ఎంపీటీసీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

**రంపచోడవరం, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి గ్రామం లో రైతుల అవసరాలను తీర్చడంలో భాగంగా తామరపల్లి పంచాయతీ రైతు సేవ కేంద్రంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో యూరియా ఎరువుల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం పాల్గొని రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "ఈసారి యూరియా బస్తాలు తక్కువగా మంజూరు కావడంతో ఉన్నతాధికారులతో చర్చించాం. ఇంకా మూడు నాలుగు రోజుల్లో అదనపు స్టాక్ గ్రామానికి చేరుకుంటుంది. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఇబ్బంది కలగలేదు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని తెలిపారు. అదే విధంగా, గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తామరపల్లి రెండో వీధిలో శానిటేషన్ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామస్తులు వీధి లైట్లు పాడైపోయి ఇబ్బంది పెడుతున్నాయని చూపించగా, సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తదనంతరం గోపవరం గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు చిట్టీదొర,



బాపనమ్మ, పిసా ఉపాధ్యక్షులు చెల్లబాయ్, పిసా కార్యదర్శి బందం రవి, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి పాండు, వి ఆర్ వో సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బాపిరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు తురసం వీరయమ్మ, %రాజుూ% హనుమంతురావు పాల్గొన్నారు. అలాగే వైస్సార్సీపీ నాయకులు అబ్బులు, ఆనంద్ రావు, రామకృష్ణ, రవి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని రేపింది. రైతులకు అందిన ఎరువులు పంటల సాగులో ఉపయుక్తం అవుతాయని వారు అభిప్రాయపడ్డారు.




## చందోలు లో రహదారులే డంపింగ్ యార్డ్ లు









### పంచాయతీ అధికారులు అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యమా?

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలంలోని కేంద్రం మేజర్ పంచాయతీ చందోలు గ్రామంలో చెత్త నిల్వ అధికారులకు సంకటంగా మారింది. పదివేల మంది జనాభా కలిగిన మేజర్ పంచాయతీలో సరైన చెత్త డంపింగ్ యార్డ్ లేదు. నివాసాల మధ్య గ్రామస్తులు అభ్యంతరాలు తెలపడంతో ఏకంగా చెత్తను రహదారులను ఆసరా చేసుకుని చెత్తను డంపింగ్ చేస్తున్నారువీధి కుక్కలు వ్యర్థాల కోసం చెత్తను చిన్నాభిన్నం చేస్తూ వాహనాలకు అడ్డుగా వస్తుండడంతో ఇటీవల రెండు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇస్తాను సారంగా ఎక్కడపడితే అక్కడ డంపింగ్ యార్డులు దర్శనమిస్తున్నాయి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని దానికి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెత్త డంపింగ్ స్థల సేకరణ చేపట్టి అక్కడికి మార్చాలని ప్రమాదాలు నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు తీరని ద్రోహం- నేడు మొసలి కన్నీళ్లు

### రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నాడు రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలి, నేడు తాము రైతు పక్షపాతినని వైసీపీ నేతలు కొత్తవేషం వేస్తే రైతులు నమ్మే పరిస్థితిలో లేరని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని గుర్తు చేశారు. జగన్ ఉచిత పంటల బీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించి నా ఒక్క కిలో కూడా కొనలేదని గుర్తు చేశారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య రంగాలను సర్వనాశనం చేసి నేడు కూటమి ప్రభు త్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ధర్నాల పేరుతో ఏపీలో శాంతి భద్రతలకు జగన్, ఆయన అనుచరులు విఘాతం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల మనోభావాలతో జగన్ ఆటలాడుతున్నారని



నిప్పులు చెరిగారు.

**రూ 48,340 కోట్లు కేటాయించి వ్యవసాయానికి పెద్దపీట**

కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, బీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అంది స్తోందని బాలాజి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తిస్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. ఈ ఏడాది వ్యవసాయ బడ్జెట్లో రూ 48,340 కోట్లు కేటాయించి వ్యవసాయానికి పెద్దపీట వేసింది కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, దిగుబడులు పెంచేందుకు అత్యాధునిక వ్యవసాయ ఆవిష్కరణకు కృషి చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి సాగు రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఏఐ ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతులు ఆదాయాన్ని పెంచాలని ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చి లాభసాటి వ్యవసాయమే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయరంగంలో సాంకేతిక విప్లవం సృష్టించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వెల్లడించారు.

## నరసాపురం క్వారీ వివాదం ఆదివాసి సంక్షేమ పరిషత్ పక్షం స్పష్టం



### డబ్బులు ఇచ్చి ప్రజల్ని మాయ చేసుకోవచ్చు కానీ చట్టాలను మార్చలేరు అన్నీ కోర్టులో తేలతాయి

**రంపచోడవరం, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలోని క్వారీ కార్యకలాపాల కారణంగా గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ బహిరంగంగా స్పందించింది. బాధితుల ఆశ్రయంపైనే తమ చర్యలు ఆధారపడి ఉంటాయని, తాము ఎప్పుడూ డబ్బులు ఆశించలేదని, నాన్ ట్రైబల్స్ రెచ్చగొట్టిన కొన్ని వర్గాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని స్పష్టం చేసింది. గురువారం నాడు రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలో బాధితులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, "క్వారీ కార్యకలాపాల వలన నిజంగా నష్టపోతున్న వారు మమ్మల్ని ఆశ్రయిస్తేనే మేము ప్రభుత్వానికి, అధికారులకు వినతి చేస్తాము. కానీ నాన్ ట్రైబల్స్ ప్రేరేపణతో కొన్ని తప్పుడు ఆరోపణలు మాపై మోపడం అన్యాయం" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**తప్పుడు ఆరోపణలపై కఠిన ప్రతిస్పందన**

సంఘంపై డబ్బులు డిమాండ్ చేశారన్న ఆరోపణల్ని ఆయన త్రోసిపుచ్చుతూ, "మేము డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం. కానీ తప్పుడు ప్రచారం చేసి మమ్మల్ని అపహాస్యం చేయాలని ప్రయత్నించే వారు జాగ్రత్తగా ఉండాలి" అని సవాలు విసిరారు. క్వారీ లావాదేవీల్లో బినామీలుగా ఉన్న కొంతమంది లాభాలు పొందుతూ, గ్రామ ప్రజల న్యాయమైన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పోతున్నారని ఆయన ఆరోపించారు. కొంతమంది తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఆదివాసి సంక్షేమ పరిషత్‌పై బురద చల్లుతున్నారని ఆయన మండిపడ్డారు.

**బాధితుల తరఫున పోరాటం**

ఇళ్ల ధ్వంసం, వ్యవసాయ భూముల నష్టం, బాంబ్ బ్లాస్టింగ్ వల్ల జీవనోపాధి దెబ్బతిన్న బాధిత రైతులు, గ్రామస్థులు సంఘాన్ని ఆశ్రయించారని శ్రీను వివరించారు. ఆ ఫిర్యాదుల ఆధారంగా అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చాయని, దాని ఆధారంగానే అధికారులను కలసి ఫిర్యాదులు చేసినట్లు ఆయన చెప్పారు.

**గ్రామ ప్రజలకు హెచ్చరిక**

నరసాపురం గ్రామంలోని ఆదివాసులకు ఆయన హితవు పలుకుతూ, "గ్రామం మొత్తం ఓనర్‌గా ఉండాల్సిన మీరు, క్వారీ యజమానుల చేత కూలీలుగా మిగిలిపోతున్నారు. ఈ వాస్తవం గ్రహించండి. మీ పక్షాన నిలబడేది ఆదివాసి సంక్షేమ పరిషత్ మాత్రమే" అని స్పష్టం చేశారు.

**చివరి నిర్ణయం కోర్టుదే**

అన్ని నిజాలు కోర్టులో తేలుతాయని, తాము ఎప్పుడూ చట్టబద్ధంగానే నడుచుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. "డబ్బులు ఇచ్చి ప్రజల్ని మాయ చేయవచ్చు కానీ చట్టాలను మార్చలేరు. న్యాయం జరగడం ఖాయం" అని ఆయన ధైర్యం నింపారు.

**సమావేశంలో పాల్గొన్నవారు**

ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్తు జిల్లా అధ్యక్షులు తీగల బాబూరావు, డివిజన్ కోఆర్డినేటర్ పీర ప్రసాద్, క్వారీ వల్ల నష్టపోతున్న బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

## పి ఏ సి ఎస్ చైర్మన్, సభ్యులు ప్రమాణ స్వీకారం .




**జి.మాడుగుల సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల వ్యవసాయ పరపతి సంఘం అధ్యకునిగా తల్లే త్రిమూర్తి గురువారం ప్రమాణం చేశారు. జనసేన పాడేరు నియోజక వర్గం ఇంచార్జ్, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ గంగులయ్య చేతుల మీదుగా ఈ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకు ముందు జనసేన మండల ప్రెసిడెంట్ మసాడి భీమన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ తో పాటు మరో ఇద్దరు డైరెక్టర్ లు కిముడు కళ్యాణం, కిముడు రమణ లు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, పాడేరు దప్పోడి వెంకటరమణ, బొర్రా విజయ రాణి, బి సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవింద్ రావు,జనసేన నుండి కోట్లంగిపద్మ, టిడిపి నుండి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యకుడు సోమెలి చిట్టిబాబు, మండల అధ్యక్షుడు కొండలరావు, నాగబ్బయి, కిడారి భీమ్ బాబు, రెడ్డిబాబు, రీమలి కొండబాబు, పాలసీ రామన్న దొర, తదితరులు హాజరయ్యారు

## ఫిజియోథెరపిస్టులకు 'డాక్టర్' వర్తించదు డీజీహెచ్ఎస్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఫిజియోథెరపిస్టులు తమ పేరు ముందు డాక్టర్(%ణతీ%) అని పెట్టుకోరాదని ద డైరె క్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ ఎస్) స్పష్టం చేసింది. డాక్టర్ (%ణతీ%) అనే పదం కేవలం నమోదు చేసుకున్న వైద్యుల(మెడికల్ ప్రాక్టిషనర్ల)కు మాత్రమే ఉద్దే శించినదని పేర్కొంది. ఈ మేరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలికి డీజీహెచ్ఎస్ డాక్టర్ సునీత శర్మ ఓ లేఖలో తెలియచేశారు. ఈ విషయంపై తమకు అనేక అభ్యంతరాలు వచ్చా యని అందులో వివరించారు.

# అంధకారంలో కే గంగవరం విద్యార్థులు

## పాఠశాలలో పేర్లు తొలగించడంతో చదువుకు దూరమైన పిల్లలు




**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా అక్షరాస్యత పెంచేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నామని ప్రకటిస్తున్న వాస్తవంగా మారుమూల గ్రామాల్లో అవి ఎక్కడ కానరావడం లేని పరిస్థితి నెలకొంది. పేద ప్రజలను అక్షరాషలు చేసేందుకు కోట్లాది నిధులను రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తుంది. అయితే మండలంలో అతి మారుమూల ప్రాంతమైన కొమ్మిక పంచాయతీ పరిధిలో గల కే గంగవరం గ్రామంలో ఉన్న పాఠశాలలో గతంలో ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు చదువుకునేవారు. కానీ ఈ విద్యా సంవత్సరంలో ఒకటి రెండు తరగతులు విద్యార్థులు మాత్రమే పాఠశాలలో ఉంచి మిగిలిన విద్యార్థుల పేర్లు తొలగించడంతో వారి పరిస్థితి అయోమయంలో పడింది. కొండపైన ఉన్న కే.గంగవరం నుండి బాలరం హైస్కూల్లో చదవాలంటే సుమారు పది కిలోమీటర్లు నడిచి పాఠశాలలో చదవాల్సి ఉంటుంది. దీంతో చేసేది ఏమీ లేక తల్లిదండ్రులతో వ్యవసాయ పనుల్లో పిల్లలు నిమగ్నమై చదువులకు దూరం ఉన్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతోనే ఇలాంటి పరిస్థితి తమ పిల్లలకు ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊర్లో పాఠశాల ఉన్న తమ పిల్లల చదువుకునే అవకాశం లేకపోయిందని ఇతర ప్రాంతాల్లో చదివించాలంటే రహదారి సక్రమంగా లేకపోవడం ఎత్తయిన కొండ ప్రాంతంలో నడిచి వెళ్లి చదువుకునే అవకాశం లేదని వారు అంటున్నారు. దీంతో తమ పిల్లలు ఇండ్లకే పరిమితం అయ్యారని వారు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ పిల్లలు 5వ తరగతి వరకు కే గంగవరం పాఠశాలలో ఉండేటట్లు చేసి ఇక్కడే చదువుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే తమ పిల్లలు భవిష్యత్తు అంధకారంలో పడినట్లేనని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందేనని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గోకవరం కుదిపేసిన దారుణం

## మైనర్ బాలికపై ఇద్దరు యువకుల అమానుష అత్యాచారం
## ప్రజాసంఘాల ఆగ్రహం, విద్యార్థి సంఘాల ధర్నా

**గోకవరం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని గ్రామంలో జరిగిన దారుణ ఘటనతో ప్రాంతమంతా ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైంది. 16 ఏళ్ల మైనర్ బాలికపై ఇద్దరు యువకులు అమానుషంగా దాడి చేసి అత్యాచారం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలిని కొరికి, శరీరంపై గాయాలు చేసి, మంచానికి కట్టి దారుణానికి పాల్పడినట్లు సమాచారం. ఈ నేరం అనంతరం నిందితులు పరారీలోకి తలదాచుకున్నారని స్థానికులు చెబుతున్నారు.

### ప్రజాసంఘాల ఆగ్రహం

ఈ ఘటనపై ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కృష్ణుని పాలెం రోడ్డులో భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంఘం నాయకులు, “ప్రభుత్వాలు మారినా, కొత్త చట్టాలు వచ్చినా మహిళలు, బాలికలపై దాడులు ఆగడం లేదు. ఇది స్పష్టమైన ప్రభుత్వ వైఫల్యం” అని




మండిపడ్డారు.

### నిందితులపై కఠిన చర్యల డిమాండ్

పి.డి.ఎస్.యు నాయకులు మాట్లాడుతూ, పరారీలో ఉన్న నిందితులను వెంటనే పట్టుకుని కఠిన శిక్షలు విధించాలని గళమెత్తారు. బాధితురాలికి వైద్య సహాయం అందించడమే కాకుండా, కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. “బాధితురాలి తల్లిదండ్రులను ఎవరూ బెదిరించకూడదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి” అని హెచ్చరించారు.




### పోరాటం కొనసాగుతుందని హెచ్చరిక

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాలు, విద్యార్థి సంస్థలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.

### సంఘీభావం తెలిపిన ప్రజలు

ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ సహకారం కొనసాగుతుందని వారు ప్రకటించారు.

# నాన్ ట్రైబల్స్ కబ్జా భూములు స్వాధీనం చేసి ఆదివాసులకు పంచాలి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కుంజ శ్రీను



**రంపచోడవరం నియోజకవర్గం, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల%-%సరంపేట ఏజెన్సీ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్ కబ్జా చేసిన భూములను ప్రభుత్వం తక్షణం స్వాధీనం చేసుకుని భూమిలేని నిరుపేద ఆదివాసులకు పంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం గొండోలు పంచాయతీ పరిధిలోని సరంపేట గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భూసమస్యలపై ఒక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, గొండోలు పంచాయతీ పరిధిలోనే వందల ఎకరాల భూములు నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్నాయని, ఇది స్థానిక ఆదివాసుల జీవనోపాధిపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. “తాతల కాలం నుంచి సంపాదించిన భూములు వలస నాన్ ట్రైబల్స్ ఆక్రమించుకోవడంతో చాలామంది ఆదివాసులు కనీసం ఒక ఎకరం భూమి లేకుండా నిరుపేదలుగా మిగిలారు” అని ఆయన విమర్శించారు. రంపచోడవరం నియోజకవర్గంలో వేలాది ఎకరాల భూములు ఇదే విధంగా నాన్ ట్రైబల్స్ చేతిలో ఉండగా, ప్రభుత్వం పట్టించుకోకుండా పోలవరం పునరావాసం కోసం మళ్లీ వారే భూములు కోట్ల రూపాయలతో కొంటుందనడం విచారకరమని తెలిపారు. “1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ 1970 తర్వాత నాన్ ట్రైబల్స్ కి పట్టాలు ఎలా వచ్చాయి? ఇది అధికారుల అవినీతి, కమీషన్ల కబంధహస్తమే” అని ఆయన ధ్వజమెత్తారు. %ూ=% కేసుల విషయంలో కూడా అధికారుల నిర్లక్ష్యం తీవ్రంగా ఉందని, ఉద్దేశపూర్వకంగా కేసులు పెండింగులో ఉంచుతున్నారని విమర్శించారు. దీనికి నిరసనగా రాబోయే రోజుల్లో %ూణజ (ూ=%) కార్యాలయాన్ని ముట్టడించే దిశగా ఆదివాసి సంక్షేమ పరిషత్ సిద్ధమవుతోందని ఆయన ప్రకటించారు. “పోలవరం నిర్వాసిత గ్రామాల కోసం వేరే ప్రాంతంలో కోట్ల రూపాయలు పెట్టి భూములు కొనకుండా, ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్ కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకుని కేటాయిస్తే ప్రభుత్వ ధనం వృథా కాకుండా ఉంటుంది” అని కుంజ శ్రీను స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, నాయకులు కారు బాబురావు, సింగోజి సత్తిబాబు, కురసాల అప్పలకొండ, సాగిని వీరమ్మ, కొసర మని రాజు, వీరభద్రం, సావిత్రి, రాంబాబు, లింగబాబు, సీతారత్నం, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ మా విత్తనాలు అందరికి ఇవ్వాలి

-ఆదివాసీ పరిరక్షణ సమితి

అనంతగిరి మండల అధ్యక్షులు సోమేల స్వామి




**అనంతగిరి,సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం పెదబిడ్డ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన రాజ్మా విత్తనాలు అందరికీ అందజేయాలని ఆదివాసీ పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షులు సోమేల స్వామి డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...కొంత మంది ప్రజలకు సరిపోలేదని ప్రజలు ఆందోళన చెందు తున్నరన్నారు,రాజ్మా విత్తనాలు ఇచ్చిన వాళ్లకే ఒ మళ్ళీరెండు,మూడు సంచులు రాజ్మా విత్తనాలు ఇచ్చినట్టు ప్రజలు సమాచారం ఇచ్చారన్నారు.ఇప్పటికైనా అగ్రికల్చర్ అధికారులు స్పందించి రాజ్మా విత్తనాలు ఎవరికైతే సరిపోలేదో వారికి అందించాలని అయన డిమాండ్ చేశారు.

# ఈ నెల 17 వరకు పెన్షన్ విద్రోహ దినం.






**అనంతగిరి, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ గురువారం నుంచి నిరసన వారం చేపడుతున్నట్లు ఏపీటీఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శి డి సన్యాసి రావు తెలిపారు. గురువారం నుంచి అనంతగిరి మండలంలో పలు పాఠశాల ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చెసారు. కార్యక్రమం లోజిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. గద్దె నెక్కి 15 నెలలైనా పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి 17 వరకు వారం రోజులపాటు రోజుకొక రీతిలో నిరసన తెలుపుతామన్నారు. పెండింగ్లో ఉన్న 4 డీఏలను తక్షణం విడుదల చేయాలని, సీపీఎస్ను రద్దు చేయాలని,మెమో 57 అమలుచేయాలి. 12 వ పీఆర్సీ కమిషన్ను నియమించాలని, ఈహెచ్ఎస్ పరిమితిని రూ.25 లక్షలకు పెంచాలని, ఇతర పనులు అప్పగించకుండా ఉపాధ్యాయులను బోధనకే వినియోగించాలని, 30 శాతం ఐఆర్ ఇవ్వడంలో ప్రభుత్వం కప్పదాటు వైఖరి మానుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వారం చేపడతున్నామన్నారు. 11న నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు,లేని పక్షంలో మండల కేంద్రాల్లో నిరసన చేపడుతున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా కార్యదర్శి డి సన్యాసిరావు, అనంతగిరి మండల అధ్యక్షులు . మంజునాథ్, మండల కార్యదర్శి జనం రాము ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ భవనం పూర్తి చేయండి!!



**అనంతగిరి,సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం పినకోట పంచాయతీ పరిధిలో గల చింతపాకలో అంగన్వాడీ భవనం పూర్తి చేయాలనీ గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు, అంగన్వాడీ భవనం లేక సుమారు20మంది పిల్లలకు అద్దె ఇంట్లో పిల్లలకు అట, పాటలు కొనసాగిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు గురువారం తెలిపారు, అధికారులు స్పందించి అంగన్వాడీ భవనం పూర్తి చేసి పిల్లల కష్టం తీర్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎఫ్ పి ఎల్ సీజన్ వన్ - 1



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి, కోటిలింగాల పేట కు చెందిన కొర్నాని వీరబాబు ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్ విజయవంతంగా ముగిసింది... ఆద్యంతం ఆసక్తికరంగా జరిగిన ఈ టోర్నీ లో వి ఎల్ పురం టీమ్ మరియు మధు వారియర్స్ టీమ్ లు ఫైనల్ కు చేరుకున్నాయి...

### ఫైనల్లో వి ఎల్ పురం టీమ్ విజయం సాధించింది...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా త్రీ టౌన్ సి ఐ వి. అప్పారావు గారు హాజరై విజేత టీమ్ కు, ప్లేయర్లకు ట్రోఫీలు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయని, వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు... ఈ టోర్నమెంట్ ఇలానే కొనసాగాలని ఆకాంక్షించారు... క్రికెట్ మాత్రమే కాకుండా అన్ని క్రీడల లోనూ ఇలాంటి పోటీలు ఏర్పాటు చేయాలని సూచించారు... ఈ సందర్భంగా టోర్నీ ని నిర్వహించిన్న వీరబాబును అభినందించారు. ఆర్గనైజర్ వీరబాబు మాట్లాడుతూ, అందరికీ క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా, అందరికీ అవకాశాలు కల్పించి ప్రోత్సహించేందుకు గానూ ఈ టోర్నీ ని ప్రారంభించడం జరిగింది అని, ఈ ట్రోర్నీ నిరంతరం కొనసాగిస్తామని అని తెలిపి, ముఖ్య అతిథిగా హాజరైన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ గారికి కు కృతజ్ఞతలు తెలిపి, క్రీడాకారుల సమక్షంలో ఘనంగా ఆహ్వానించి, సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీవీ విలేకరి వాసు గారు త్రీ టౌన్ పిఎస్ కానిస్టేబుల్ కొండబాబు, రామకృష్ణ(ఆర్కె) మధు, చంద్రరావు, తరుణ్ మరియు బాధ్యత ఫౌండేషన్ అధ్యక్షులు గారా అజయ్ కుమార్ పాల్గొన్నారు...

# అభివృద్ధికి నోచుకోని గరుగుబిల్లి.

## చోద్యం చూస్తున్న అధికారులు, పాలకులు
## రాళ్లగెడ్డలో వంతెన నిర్మాణం ఎమాయే?



**అనంతగిరి,సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం గరుగుబిల్లి పంచాయితీ రాళ్లగడ్డలో స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 79 వ సంవత్సరాలు గడిచిన గిరిజన ప్రాంతంలో బ్రతుకు మారలేదు.కనీసం మాకు రోడ్డు సౌకర్యం గానీ వంతెన లేకపోవడం చాలా దారుణమని ఎనో మార్లు అధికారులకు గాని ఇటు రాజకీయ నాయకులకు వినతి పత్రం రూపంలో ఇవ్వటమే కాకుండా నిరసనలు,ధర్నాలు చేసిన మాపై ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని వాపోయారు,పలు మార్లు వినతులు ఇచ్చిన తర్వాత పక్కన పెడుతున్నారని అన్నారు.సమస్య పరిరిస్కారించడం విఫలం అయితే అధికారులు, రాజకీయ నాయకులు ఉండాలని గ్రామస్తులు విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్య పరిస్కారం చేయాలనీ గరుగుబిల్లి పంచాయితీ ఉన్న గ్రామ ప్రజలు కోరుతున్నారు.అలాగే ఎవరికీ ఏమైనా గానీ లేదా ఆరోగ్యం బాగులేకపోయిన గానీ ఆసుపత్రికి తీసుకువెళ్లాలన్నా ఇటు గజపతినగరం వెళ్లటానికి 5 కిలోమీటర్లు వస్తుంది. శృంగవరపుకోట వెళ్లాలంటే 50 కిలోమీటర్లు వస్తుంది.కావున మాకు రాళ్లగడ్డలో వంతెన నిర్మించాలని కోరారు. ఈ సమస్యపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా కష్టాలు గుర్తించి మాకు మా గ్రామంలో ఆనుకొని రాళ్లగడ్డలో వంతెన నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి యూత్ ప్రెసిడెంట్ మహేష్,క్రాంతి,రవి, రమేష్,శ్రీకాంత్,అఖిల్,దిలీప్, బద్రి,అశోక్,మాస్,దేవిడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యారావుపేట పెద్ద కాలవ రోడ్డు నుండి అంగర వెళ్లె కాలవ రహదారికి గోతులు,గుంతలను పూడ్పించిన సూర్యాపేట టిడిపి నాయకులు



**ఆలమూరు, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం సూర్యారావు పేట గ్రామం నుండి పెద్ద కాలవంతెన నుండి, అంగర వెళ్లే కాలవ రహదారి గత కొంతకాలంగా గోతులు మయంతో ఉన్న కారణంగా ప్రయాణికుల ఇబ్బందిని గమనించిన సూర్యారావుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు రంగంలోకి దిగి రహదారి వెంబడి గోతులను జేసిబి సహాయంతో పూడ్పించినారు. ఆ రహదారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులు, రైతులు, పలు గ్రామాల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తూ ఉండడం గమనించిన ఉమ్మడి కూటమి తెలుగుదేశం నాయకులు ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాలా జయరాజు, సూర్యారావుపేట టిడిపి గ్రామ పార్టీ నాయకులు కాలా ప్రసాద్ దగ్గరుండి, జెసిబి సహాయంతో, స్వయంగా వారు రంగంలో దిగి, రహదారి వాసులకు ఇబ్బంది లేకుండా చేస్తున్న కృషికి, పలువురు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ సమస్యల మీద, వీరికి సహకారంగా, మద్దతుగా సూర్యాపేట గ్రామ నాయకులు, శెట్టిబలిజ ప్రముఖ నాయకులు వనుం సూరిబాబు పలువురు నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తున్నారు.

# సూర్యారావుపేటలో స్మార్ట్ కార్డుల పంపిణీ.



**ఆలమూరు, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆలమూరు మండల తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు కాల జయరాజు అన్నారు. గురువారం ఆలమూరు మండలం సూర్యారావుపేట గ్రామంలో జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో అధికారులతో కలిసి కూటమి నాయకులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డును ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్ళవచ్చని, ఈ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని ఈ సందర్భంగా కాలా జయరాజు,టిడిపి సూర్యారావుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కాలా ప్రసాద్ వ్యాఖ్యానించారు.గ్రామంలో మొత్తం 460 కార్డులకు గాను గురువారం 100 మంది లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాల సూరిబాబు, మెకానిక్ సూరిబాబు,శెట్టిబలిజ సంఘం నాయకుడు వనుం సూరిబాబు,సచివాలయం సిబ్బంది వి.భార్గవి,జి.శివ ప్రసాద్,టి.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డులతో అనేక ప్రయోజనాలు

## తెదేపా మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు.



**ఆలమూరు,సెప్టెంబర్ 11(అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆలమూరు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు అన్నారు. గురువారం అలమూరులో జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో అధికారులతో కలిసి కూటమి నాయకులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డును ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్ళవచ్చని, ఈ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని ఈ సందర్భంగా ఈదల సత్తిబాబు వ్యాఖ్యానించారు. లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో కె జె ప్రకాశ్ బాబు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఈదల రాంబాబు. సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు,ఏఎంసీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు, జనార్ధనస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, అనుసూరి నాగరత్నం, చీపురుపల్లి గణేష్, చల్లా బాబి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొప్పెల్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**ఆలమూరు,సెప్టెంబర్ 11(అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆలమూరు మండల డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి అన్నారు. గురువారం ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో అధికారులతో కలిసి కూటమి నాయకులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డును ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్ళవచ్చని, ఈ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని ఈ సందర్భంగా మెర్ల గోపాలస్వామి,టిడిపి చొప్పెల్ల గ్రామ యూనిట్ కన్వీనర్ బళ్ళ హరికృష్ణ వ్యాఖ్యానించారు.గ్రామంలో 4 రేషన్ షాపుల నిమిత్తం మొత్తం 1750 కార్డులకు గాను గురువారం చాలా మంది లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి చొప్పెల్ల గ్రామ కమిటీ ప్రెసిడెంట్ మద్ది సతీష్,ప్రధానకార్యదర్శి వెన్న భీమశంకరం కూటమి నాయకులు సకుమళ్ళ రాముడు,దంగేటి బాపనయ్య,పలువురు సీనియర్ నాయకులు,రెవెన్యూ సిబ్బంది ప్రకాష్,ఏడిద వెంకటాద్రి,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా కలెక్టర్ గా వినోద్ కుమార్ బాధ్యతలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కలెక్టర్ వినోద్ కుమార్ వైద్య వృత్తిలో రాణించారు.. సివిల్స్ కి ఎంపికయ్యారు మొదటిగా ఎంబిబిఎస్ పూర్తి చేసి డాక్టర్ అయ్యారు. ఆ తరువాత 2004 -05 ఐఏఎస్ బ్యాచ్ కు ఎంపికయ్యారు. గతంలోనే అనంతపురం ఉమ్మడి జిల్లా ట్రైన్ కలెక్టర్ గా తన కెరీర్ ప్రారంభించారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా, రంపచోడవరం సబ్ కలెక్టర్ గా, నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా సేవలందించారు. పార్వతీపురం ట్రైబల్ వెల్ఫేర్ లోను కొన్నిలు సేవలందించి, గ్రామీణ తాగునీరు మైండ్స్ ల్యాండ్ తదితరు శాఖల్లో పని చేశారు. 2024 ఏప్రిల్ 3న అనంతపురం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. నేడు జరిగిన 12 మంది కలెక్టర్ల బదిలీల్లో భాగంగా బాపట్ల జిల్లా నాలుగవ కలెక్టర్ గా డాక్టర్ వినోద్ కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

# ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం..



**శంఖవరం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కృషితో ప్రత్తిపాడు నియోజకవర్గంలో గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. వివరాల్లోకెళ్తే.. శంఖవరం మండలంలో గిరిజన గ్రామాలైన వేళంగి,పెదమల్లాపురం తదితర గ్రామాలకు నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలని కోరుతూ కొన్నేళ్లుగా గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పెద మల్లాపురం వెళ్లే రహదారి అత్యంత అధ్వానంగా మారడంతో బస్సు సర్వీసును నిలిపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇటీవల శంఖవరం నుండి పెద మల్లాపురం వరకు కొత్త రోడ్డు నిర్మించారు, దీంతో బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని కోరుతూ ఈ ఏడాది జులై లో స్థానిక జనసేన నాయకుడు, డి ఆర్ యు సి సి సభ్యులు గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల ప్రజలు కాకినాడ క్యాంపు కార్యాలయంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందించగా, వెంటనే స్పందించిన ఎంపీ ఉదయ్ అప్పటికప్పుడు జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి బస్సు సర్వీసు ను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో నేటి నుండి కాకినాడ నుండి కత్తిపూడి మీదుగా వేళంగి వరకు రోజుకు రెండు బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరితగతిన స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు గిరిజన గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి భరోసా.

మృతిరాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం,



**అనంతగిరి, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు కుటుంబానికి భరోసా ఎల్లప్పుడు ఉంటుందని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు,కొత్తూరు పంచాయతీ ఉపసర్పంచ్ గాలి నరేంద్ర అన్నారు. గురువారం మండలంలోని టోకూరు పంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్త గెమ్మెల రాజు కుమార్తె గెమ్మెల అనిత( 25) విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో బుధవారం రాత్రి అకస్మాత్తుగా మరణించింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు గాలి నరేంద్ర తమ కార్యకర్తలతో కలిసివచ్చి కుటుంబానికి భరోసా చెప్పి ధైర్యం చెప్పారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండ ఎప్పుడు ఉంటుందని మృతురాలు అనిత తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు, అలాగే ప్రతి కార్యకర్త కుటుంబం టిడిపి సేవలను మరిచిపోరాదని గుర్తు చేస్తూ మృతి రాలికి 6 నెలల బాబు ఉన్నాడనే విష్యం తెలుసుకుని బాబుకి పాల ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంటిపర్తి.బుజ్జిబాబు మరియు పార్టీ నాయకుల చేతులమీదుగా ఆర్థిక సహాయం అందిచి చేయిత ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు, కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అంటిపర్తి బుజ్జిబాబు తడబారికి ఆనంద్ దొన్ను చిరంజీవి కృష్ణ సోమన్న పెద్ద దొన్ను కళారాజ్ చంద్రరావు స్థానిక సర్పంచ్ మొసియా భీమన్న గురుమూర్తి లచ్చన్న తదితరులు హాజరయ్యారు,

## కొడుకు లేని లోటు ఆ తల్లికి,
## ఆ కుటుంబానికి రానివ్వం : గాదె



**చిలకలూరిపేట సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల చిలకలూరిపేట, నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు జగ్గారపు సంజయ్ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి కుటుంబానికి అండగా నిలబడుతూ 5 లక్షల బీమా చెక్కును పంపించడం జరిగింది. ఆ చెక్కును ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య , జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ మరియు స్థానిక నాయకులతో కలిసి ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రియాశీలక వాలంటీర్ మండలనేని చరణ్ తేజ పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా పంపించిన లెటర్ ను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి సుభాని, పట్టణ అధ్యక్షులు మునీర్ హాసన్, చిలకలూరిపేట మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆమదాల లీలా కిషోర్, నాదెండ్ల మండలం అధ్యక్షులు శరత్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 12,13,14 తేదిల్లో రాజమండ్రి జేఎన్ రోడ్డు మన్యం గార్డెన్స్ నందు, మెగా ఆటో ఎక్స్పో



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 12,13,14 తేదిల్లో రాజమండ్రిలోని జె.ఎన్. రోడ్డు లో కార్ల ఎక్స్ పో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్రియేటర్ ఆర్గనైజేషన్ ప్రతినిధి పీ ఎస్ శివకుమార్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ఏడాది ఆర్ట్స్ కళాశాల మైదానం లో తాము నిర్వహించిన కార్ల ఎక్స్ పో కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా రాజమండ్రి లో కార్ల ఎక్స్ పో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటిపూడి గ్రూప్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ ఎక్స్ పోలో సుమారు 20 కార్ల కంపెనీలతో పాటు సుజుకీ, హెూండా, టీవీఎస్ తదతర ద్విచక్ర వాహనాల కంపెనీలు కూడా పాల్గొంటున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో కార్లు ఖరీదు తగ్గిందన్నారు. దసరా, దీపావళి కి కార్లు, ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసేవారు ఈ ఎక్స్ పోలో పాల్గొని వాటి ధరలను సులభంగా తెలుసుకోవచ్చు న్నారు. రాజమండ్రి నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈనెల 12 ఉదయం రాజమండ్రి లో ఫ్రీడం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సిటీ వైసిపి కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీ మిథున్ రెడ్డి





**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి గురువారం రాజమహేంద్రవరం విచ్చేసారు. ఈసందర్భంగా స్థానిక వివెల్ పురం మార్గాని ఎస్టేట్స్ లోని వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయాన్ని సందర్శించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం ఆయన వెంట వచ్చారు. మాజీ ఎంపీ, వైస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ , బిసి సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైసిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు పూలు జల్లి, శాలువాలు కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేదమంత్రాలతో పూర్ణకుంభ స్వాగతించి, ఆశీర్వచనం అందజేసారు.

## సచివాలయ కార్యాలయంలో ఇచ్చిన రాజ్మా విత్తనాలు ప్రతి రైతు కు అందజేయాలి.

ఆదివాసీ పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షులు సోమేల స్వామి

**అనంతగిరి, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెదబిడ్డ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన రాజ్మా విత్తనాలు అందరికీ అందజేయాలి.కొంత మంది రైతులకు సరిపోలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.రాజ్మా విత్తనాలు ఇచ్చిన వాళ్లకే ఒక పట్టకే రెండు మూడు రాజ్మా విత్తనాలు ఇచ్చినట్టు రైతులు సమాచారం అందించారు.ఇప్పటికైనా సచివాలయం అగ్రికల్చర్ సిబ్బంది స్పందించి పై అధికారులను తెలియజేయాలని రైతులు కోరారు.రాజ్మా విత్తనాలు ఎవరికైతే సరిపోలేదు వారికి తక్షణమే రాజ్మ విత్తనాలు సరిపోలేని వారికీ వెంటనే అందించాలని ఆదివాసీ పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షులు సోమేల స్వామి డిమాండ్ చేశారు.

## కొనాపురం పంచాయతీలో రేషన్ కార్డులు మూడువ రోజు పంపిణీ

పంచాయతీ విఆర్ఓ పి.విజయమణి.



**అల్లూరి జిల్లా అనంతగిరి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కొనాపురం గ్రామ పంచాయతీలో గురువారం నాడు స్మార్ట్ రేషన్ కార్డులు మూడో రోజులు పంపిణీ చేయడం జరిగింది. రేషన్ డిపోల పరిధిలో గ్రామస్తులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రీసెంట్ స్మార్ట్ కార్డులు కోనాపురం రెవిన్యూ కార్యదర్శి పి విజయ మణి కూటమి నాయకులు పిసా కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించారు, ఈ కార్యక్రమంలో కేశ కమిటీ అధ్యక్షుడు పూజారి మంగళ వీఆర్ఏ తడబారీకి సంజీవరావు, తెలుగుదేశం పార్టీ నాయకుడు పూజారి దున్ను, గ్రామ వార్డు సభ్యులు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# చందోలు కు నేనె రాజు.... నేనే మంత్రి




పెత్తనం బారెడు...

అబివృద్ధి మూరేడు ....

చందోలు ఇలా కులో నా కనుసన్నాలోనే జరగాలి

చందోలులో షాడోలుదే రాజ్యం....?



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐడుగు కృష్ణ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలంలోని చందోలు గ్రామంలో రాజకీయం ఎప్పటికప్పుడు నూతన పుంతలు తొక్కుతూ ఉంటుంది. ఇవాళ జరిగింది రేపు జరగాలి అని ఎక్కడ ఉండదు. ఇలాంటి సంఘటన పరిస్థితి చందోలు గ్రామంలో నెలకొంది. ఒక యువకుడు మాత్రం సేవే మార్గంగా ప్రజలకు, పేదలకు సాయం చేస్తూ అభిమానం సంపాదించుకున్నారు. కానీ మాజీ మాత్రం దీనికి విరుద్ధంగా ఉంటూ అబివృద్ధి అంటే నాకు నచ్చదు. ఏది జరగాలి అన్న నాకు సమాచారం ఇవ్వాలి. నా అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి అని విలేకరులకు సైతం హుకుం జారీ చేస్తున్నారు. అసలు పేదలకు ఎప్పుడు సాయం చేసిన సంఘటన కూడాఎక్కడ లేదు అంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు ఆ గ్రామంలో నేటి నాయకులు పార్టీ అబివృద్ధి కోసం ముందుకు సాగుతుంటే మాజీ మాత్రం జీర్ణించుకోలేక అబివృద్ధికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. అనేది ప్రతి ఒక్కరి మాట. ఈ ఛందోలు గ్రామంలో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు జరుగుతుంటే పాత్రికేయులు ప్రజలకు తెలియజేస్తున్నారు. ఇలా చేయటం సమాజం మంచికోసం అనేది ప్రతి ఒక్కరికి తెలిసిన జీవిత సత్యం.ఇలాంటి సంఘటన చందోలు గ్రామంలోజరిగింది అనేది గ్రామం లో ఒక చర్చ. అసలు సుమారుగా10000జనాభా ఉండగా డంపింగ్(చెత్త వేయటానికి ప్రదేశం లేదు అంటే అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఈ గ్రామంలో ప్రభుత్వ స్థలాలు కోకొల్లలు గా ఉన్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్నారు. ప్రజా వాసాలు కి దూరంగా చెత్త వేస్తే ఇబ్బందులు ఉండవు అనేది ప్రతి ఒక్కరి మాట. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలు సేకరణ చేసి ప్రజా వాసాలు కి దూరంగా చెత్త వేయాలి అని చందోలు ప్రజల ఆకాంక్ష

## ఇళ్లు పొంది నివాసం లేనివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోండి : ప్రత్తిపాటి

టీడీపీ ప్రభుత్వంలో ఇళ్లు నిర్మించి, రోడ్లువేసి, మౌలిక వసతులు కల్పించినా నేటికీ వాటిలో ఉండకపోతే ఎలా?

టిడ్కో గృహ సముదాయంలో నిర్మిస్తున్న దుకాణాలు, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సచివాలయం నిర్మాణపనులు త్వరగా పూర్తిచేయండి

పట్టణ గృహ నిర్మాణం, టిడ్కో గృహాల స్థితిగతులపై అధికారులతో మాజీమంత్రి ప్రత్తిపాటి సమీక్ష



**చిలకలూరిపేట సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం సదుద్దేశంతో చేపట్టిన గృహ నిర్మాణ పథకాన్ని ఇళ్లు లేని పేదలు సద్వినియోగం చేసుకోవాలని, టిడ్కో ఇళ్లుపొందిన వారు వాటిని వినియోగించుకోకుండా నిరుపయోగంగా ఉంచడాన్ని ప్రభుత్వం ఉపేక్షించదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. లబ్ధిదారులు టిడ్కోగృహాల్లో నివాసం ఉండనిపక్షంలో, వారి అర్హతను రద్దుచేసి, కొత్తవారికి కేటాయిస్తుందని త్వరలోనే ఈ దిశగా నిర్ణయం వెలువడుతుందని ఆయన స్పష్టంచేశారు. గురువారం ఆయన టిడ్కోగృహ నిర్మాణం, నివాసయోగ్యత, అర్హుల ఎంపికపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మౌలిక వసతులు కల్పించినా, రవాణా సౌకర్యం ఏర్పాటుచేసినా టిడ్కోఇళ్లు పొందిన లబ్ధిదారులు గృహాల్లో నివాసం లేకపోవడంపై ప్రత్తిపాటి అధికారుల్ని ఆరాతీశారు.

### 4512 ఇళ్లకు 1529లోనే నివాసముంటే ఎలా?

గతంలో టీడీపీప్రభుత్వంలోనే పట్టణంలో ఫేజ్-1లో భాగంగా 4,512 టిడ్కో ఇళ్లు నిర్మించడం జరిగిందని, వాటిలో కేవలం 1529 ఇళ్లలో మాత్రమే పేదలు నివాసముంటున్నారని, 2504 మంది లబ్ధిదారులు తాళాలు తీసుకొని కూడా ఇళ్లను నిరుపయోగంగా ఉంచారని అధికారులు ఎమ్మెల్యేకు తెలియచేశారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ వాటాతో పాటు, లబ్ధిదారులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణం సకాలంలో చెల్లించకపోవడంపైనా ప్రత్తిపాటి అధికారుల్ని ప్రశ్నించారు. ఇళ్లు పొందినవారు ఈఎమ్ఐలు కట్టడం లేదని, దానివల్ల కొత్తవారికి బ్యాంకులు రుణాలునిరాకరిస్తున్నాయని అధికారులు చెప్పారు. తొలిదశలో ఇళ్లు పొందినవారిలో 570 మందికి బ్యాంకులు నేటికీ రుణాలు ఇవ్వలేదని తెలిపారు. తక్షణమే మెప్మా సిబ్బంది ద్వారా ఇళ్లలబ్ధిదారులు తమవాటా సొమ్ము చెల్లించేలా చూడాలని, రుణాలు పొందాల్సిన వారికి మేలుజరిగేలా త్వరలోనే బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. లబ్ధిదారులతో నేరుగా బ్యాంకులు మాట్లాడితే, వారి సందేహాలు తొలగిపోయి రుణమంజూరుకు మార్గం సుగమం అవుతుందన్నారు. బ్యాంకు అధికారులతో నెలనెలా బ్యాంక్ రుణాలు చెల్లించకపోయినా, ఇళ్లలో నివాసం ఉండకపోయినా, విద్యుత్ బిల్లులు చెల్లించకపోయినా ఇళ్లు పొందినవారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, అర్హులైన కొత్తవారికి కేటాయిస్తామనే సమాచారాన్ని టిడ్కో లబ్ధిదారులకు తెలియచేయాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అప్పటికీ వారు నివాసానికి ఆసక్తి చూపకుంటే వారి గృహ రిజిస్ట్రేషన్లు రద్దుచేయాలన్నారు. టిడ్కో గృహ సముదాయంలో నివాసముండే ప్రజలకోసం నిర్మిస్తున్న దుకాణ సముదాయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పాఠశాల, సచివాలయం, రేషన్ దుకాణం నిర్మాణ పనుల్ని కూడా త్వరగా పూర్తిచేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. టిడ్కో నివాస సముదాయం సమీపంలోనే శ్మశానవాటిక ఉండేలా చూడాలన్న అధికారుల విజ్ఞప్తిపై మాజీమంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యపై మంత్రి నారాయణతో మాట్లాడతానని, ఈ లోపు శ్మశానవాటికకు అనువైన స్థలాన్ని అధికారులు ఎంపిక చేయాలని ప్రత్తిపాటి సూచించారు.

### 1008 ఇళ్లనిర్మాణం నవంబర్ కి పూర్తై సంక్రాంతికి గృహప్రవేశాలు జరిగేలా చూడండి

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రారంభించిన రెండోదశ ఇళ్లనిర్మాణం ఎంతవరకు వచ్చిందని, ఈ దశలో నిర్మిస్తున్న 1008 ఇళ్లు ఎప్పటిలోగా పూర్తవుతాయని ప్రత్తిపాటి ప్రశ్నించగా, డిసెంబర్ నాటికి పూర్తవుతాయని, రోజుకు 200 మందికి పైగా పనివాళ్లు నిర్మాణపనులు చేస్తున్నారని అధికారులు తెలిపారు. నవంబర్ నాటికే నిర్మాణాలు పూర్తిచేసి, సకల హంగులతో 2026 సంక్రాంతికి పేదలు గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని ప్రత్తిపాటి అదేశించారు. సమీక్ష సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కౌన్సిలర్ మౌలాలి, టిడ్కో అధికారులు, మెప్మా అధికారులు అరిఫా సుల్తానా తదితరులున్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా తక్షణ చర్యలు చేపట్టిన మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికీ అభినందనలు ఎ మ్మెల్యే సత్య ప్రభ



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ సెప్టెంబర్ 11):** నేపాల్ దేశంలో నేతల అవినీతి వ్యతిరేకంగా అక్కడి యువతరం “జెన్ జడ్” పేరిట చేపట్టిన ఉద్యమం అల్లర్లకు దారి తీయడం వల్ల 215 మంది తెలుగువారు ఆ దేశంలో చిక్కుకుపోయారు. ఈ పరిస్థితిలో నేపాల్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తక్షణ చర్యలు చేపట్టడం అభినందనీయమైన విషయం. ఎప్పుడూ ప్రజల పక్షాన్నే నిలిచే లోకేష్ అనంతపురం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన “సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్” కార్యక్రమానికి హాజరుకాకుండా, ప్రజల ప్రాణాల కాపాడటమే ప్రధాన లక్ష్యంగా, నేపాల్‌లో చిక్కుకున్న బాధితుల కోసం సమగ్ర చర్యలు ప్రారంభించారు. నాయకులు మాటల్లో కాదు, చేతల్లో చూపించాలనే ఆయన సంకల్పానికి ఇది స్పష్టమైన ఉదాహరణ. నేపాల్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు..తక్షణ సహాయం అందించేందుకు హెల్ప్ లైన్ , ఆహారం, నీరు, వైద్య సదుపాయాలు వంటి సహాయక చర్యలు చేపట్టారు.. ఇతర అవసరాల కోసం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి బాధితుడిని సురక్షితంగా స్వగ్రామాలకు రప్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది . నేపాల్‌లో ప్రస్తుతం చిక్కుకుపోయిన 215 మంది తెలుగు ప్రజల భద్రత విషయంలో నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలను అందరూ ప్రశంసిస్తున్నారు... రాష్ట్ర ప్రభుత్వం తరపున, ఆయన చేపట్టిన చర్యలు పరిపాలనా బాధ్యతతో పాటు, మానవత్వానికి కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి అంటున్నారు.. ప్రజల కోసం తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని , ఎక్కడైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పౌరులకు అండగా నిలుస్తానని, తాను మాటలతో కాదు, చేతలతో ప్రజలకు తోడుగా ఉంటానని మరోసారి లోకేష్ నిరూపించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తక్షణం స్పందించిన తీరు, చేపట్టిన చర్యలు వారి ఉత్తమ నాయకత్వానికి ఉదాహరణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా, నేపాల్‌లో చిక్కుకున్న బాధితులకు అండగా నిలిచిన నారా లోకేష్ ని, అలాగే సహాయక చర్యల్లో భాగస్వాములైన అధికారులను, స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ప్రతి ఒక్కరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను

## ఐక్య పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ



**దేవనకొండ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడి కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమించినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయనీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయం నందు అంగన్వాడీ వర్కర్స్ మండల మహాసభ జ్యోతి లక్ష్మీ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వెంకటమ్మ మరియు సిఐటియు మండల కార్యదర్శి అశోక్, మాట్లాడుతూ, రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారం పోయిన తర్వాత ఒకలాగా ప్రవర్తిస్తున్నారని గత సార్వత్రిక ఎన్నికల కంటే ముందు పోరాటం నేపథ్యంలో అప్పటి ప్రతిపక్ష పార్టీ ఇప్పటి అధికార పార్టీ తెలుగుదేశం అంగన్వాడీ వర్కర్స్ వర్కర్స్ సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరిస్తామని కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్ సౌకర్యము, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు అంటే అంశాలను మా ప్రభుత్వం ద్వారానే మీకు అందిస్తామని మాయమాటలు చెప్పి నాయకులు అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఇప్పటికీ సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపడం లేదన్నరూ కావున భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో అందరూ ఐక్యంగా పోరాడుదాం అని వారు పిలుపునిచ్చారు..... ఈ కార్యక్రమంలో కార్యకర్తలు లక్ష్మీ సరోజ వెంకటమ్మ రంగమ్మ సావిత్రి తోపాటు మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీ అధ్యక్షులుగా మాబున్నీ, కార్యదర్శిగా ఎర్రమ్మ ఉపాధ్యక్షులుగా భార్గవి సహాయ కార్యదర్శిగా గంగమ్మ లక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

### ఏఐటీయూసీ నుండి సిఐటియులో చేరిక....

ఏఐటియుసి ప్రాజెక్టు నాయకురాలు శ్రీదేవి మరియు కోటకొండ సెక్టార్ కు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ ప్రాజెక్టు కార్యదర్శి మండల నాయకురాలు మాబున్ని ఆధ్వర్యంలో సిఐటియు లో చేరారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకటమ్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సమస్యలపై నికరమైనటువంటి పోరాటాలు చేసేది సిఐటియునేనని శ్రీదేవి చేరిక సిఐటియు కి మరింత అదనపు బలం చేకూరుతుందని వారు పేర్కొన్నారు.



## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు వెంటనే రద్దుచేయాలి

గోమాంగి పాడులో బహిరంగ సభ

అధిక సంఖ్యలో పాల్గొన్న ఆదివాసీలు.

గిరిజన భూములు జోలికి వస్తే ఎంతటి వారైనా ఎదురిస్తాం - జడ్పీటీసీ దీసరి గంగ రాజు.





**అనంతగిరి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం వేంగడ పంచాయితీ గోమంగిపాడు గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రోజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని హైడ్రో పవర్ ప్రోజెక్ట్ పోరాట కమిటీ అధ్యక్షుడు సాలేపు లచ్చన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు గిరిజన సంఘం మండల అధ్యక్షుడు వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుచరులు అదానీ, నవయుగ కంపెనీలకు జిల్లాలో అనంతగిరి మండలం సగభాగం హెూల్ సేల్ గా పెదకోట, గుజ్జెలి,చిట్టంపాడు మజ్జివలస కేంద్రంగా వేంగడ,పైనంపాడు,వాలాసి పంచాయితీలు అమ్మేసి గిరిజనులకు జలసమాధి చేయడానికి గిరిజనుల భూములు ఆక్రమణ చేస్తూ కొండలు గుట్టలు వారి ఆధీనంలో తీసుకోవాడానికి నవయుగ కంపెనీ ఏజెంట్లు సరిహద్దు హద్దులు దిమ్మలు వేసి గ్రామాల్లో పర్యటించి గిరిజనులకు భయభ్రాంతులకు గురి చేసే పరిస్థితి ఏర్పడుతుంది నవయుగ ఏజెంట్ ప్రభుత్వ అధికారులతో కలిసి గ్రామంలో ప్రవేశించి గిరిజనులతో వాగ్వివాదానికి దిగి బెదిరించే పరిస్థితి ఏర్పడింది ఈ విషయంపై జిల్లా ఎస్పీ అమీత్ బర్ధార్ దృష్టికి తీసుకు వెళ్లి వివరించడం జరిగింది. గ్రామాల్లో కొత్త వ్యక్తులు గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే ప్రజలు మీ కస్టడీలో ఉంచి పోలిసు వారికి పిర్యాదు చేయాలని ప్రజాలకు అవగాహన పరచడం జరిగింది గ్రామాల్లో శాంతి భద్రతలు ఎవరైనా సృష్టిస్తే పోలీసులకు పిర్యాదు చేయాలని మొండిగా వ్యవహరిస్తే తరిమి కొట్టాలని నవయుగ కంపెనీ ఏజెంట్లు గ్రామాల్లో తిరగక పోతే ఎటువంటి గొడవలు భయాందోళనలు ఉండవని వారిపై చర్యలు తీసుకోవాలని 5 వ షెడ్యూల్ ఏరియాలో 1/70 చట్టాన్ని ఉల్లంఘించి పీసా చట్టాలను తుంగలో తొక్కాలని ప్రయత్నిస్తున్న ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి.శ్రీరాములు,ఎమ్.గోవిందు,కె.వెంకటరావు,కె.చిన్నయ్య, పీసా కమిటీ సభ్యులు అప్పలనాయుడు, దుర్గా, దేముడు,రామన్న సి.హెచ్.రామూర్తి,రాము, కృష్ణ, అనీల్ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భ్రామరీ పుష్పవనంలో బిల్వంమొక్కలు నాటే కార్యక్రమం





**శ్రీశైలం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంపర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల విస్తృతంగా మొక్కలు నాటడం జరుగుతోందని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు అన్నారు. క్షేత్రంలో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు మొత్తం మొక్కలలో 30 శాతం దేవతా మొక్కలను నాటడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా భ్రామరీ పుష్పవనంలో బిల్వమొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే భ్రామరీ పుష్పవనంలో మహాబిల్వం మొక్కలు పెంచబడుతున్నాయన్నారు. ప్రస్తుతం 2000 బిల్వం మొక్కలను నాటడం జరుగుతోందన్నారు. ఈ 2000 బిల్వం మొక్కలను విరాళంగా అందజేసిన ఎన్. ఆదికేశవులురెడ్డి, చైర్మన్, ఎన్.డి.ఆర్ గ్రూప్, నెల్లూరు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలం ముగిసేలోగా కనీసం 5000 మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇప్పటికే పలుచోట్ల సుమారు 3000, మొక్కలు నాటడం జరిగిందన్నారు. పలుచోట్ల దేవతా వృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, ఉద్యానవనాలలో పూలచెట్లు, సుందరీకరణ మొక్కలు నాటేవిధంగా సమగ్ర విధానాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటబడుతున్నాయన్నారు. అదేవిధంగా పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైన చోట్ల నీడనిచ్చే చెట్లు నాటబడుతున్నాయన్నారు. వలయరహదారికిరువైపులా కూడా మరిన్ని మొక్కలు నాటడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా నాటిన చెట్ల సంరక్షణపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్ళు పోస్తుండాలన్నరు. ఆరుబయలు ప్రదేశాలు, రహదారికిరువైపులా నాటబడుతున్న మొక్కలకు తప్పనిసరిగా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. తరువాత ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న దాత శ్రీ ఆదికేశవులురెడ్డి మాట్లాడుతూ స్వామివారి నిత్యకైంకర్యానికి వినియోగించుకునేందుకు వీలుగా మొత్తం 2000 బిల్వం మొక్కలను దేవస్థానానికి విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో ఉద్యానవన అధికారి ఎస్. లోకేష్, ఉద్యానవన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకి కూర్చున్న మాల సంఘం సభ్యులు





**ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గురువారం నాడు మాల సంఘం సభ్యులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది10వ వార్డ్ లో అక్రమంగా హౌమ్ చర్చ్ నిర్వహిస్తున్న పాస్టర్ పై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతి లేకుండా ఇతర గ్రామాల నుండి వచ్చే వారితో ఎస్సీ వాడ జననివాసాల మధ్య ఇంట్లో చర్చిని నిర్వహిస్తూ, అక్రమంగా ఇల్లును చర్చిని నిర్మిస్తూ, కాలనీవాసుల రోడ్డును కబ్జా చేసి తమ మనోభావాలను దెబ్బ తీస్తున్న పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని మాల సంఘ సభ్యులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ తమ తాత ముత్తాతల తరాల నుండి తాము ఇక్కడ నివసిస్తున్నమని, కానీ ఎక్కడ నుండో బ్రతకవచ్చిన పాస్టర్ ,ఇతర గ్రామాల నుండి వచ్చే వారితో అక్రమంగా చర్చిని నిర్వహిస్తూ, అనుమతులు లేకుండా చర్చిని నిర్మిస్తు,తమ పై పెత్తనం చెలాయిస్తూ తము నీవసిస్తున్న ఇండ్ల స్థలాల పై కన్ను వేశాడని ఆరోపించారు. తమ కాలనీ స్థలం మొత్తం తనదే అని చెప్పుకుంటూ తమను ఇబ్బందులు గురిచేస్తునారన్నారు.ఈ విషయం పై అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకుంటలేరని,అందుకు తాము మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు.అనుమతి లేకుండా జనావాసాలు మధ్యలో అక్రమంగా చర్చి నిర్వహిస్తు,చర్చి గోడలను నిర్మిస్తున్న వాటిని తొలగించి పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని లేని యెడల నిరవధిక దీక్ష చేపడతామని హేచ్చరించారు.దీంతో మండల తహసీల్దార్,కమిషనర్ , ఎస్సై, వచ్చి కాలనీ వాసులతో చర్చలు జరిపారు.ఇటీవల కాలంలో అక్రమంగా చర్చి గోడలను నిర్మిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.ఈ విషయం పై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళమని 15 రోజుల్లో సర్వే నిర్వహించి, న్యాయం చేస్తామని,చర్చి అనుమతి లేకుండా నిర్వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది .దీంతో ఎస్సీ కాలనీ వాసులు శాంతించారు.15 రోజుల్లో సమస్య పరిష్కారం చేయకుంటే కాలనీ వాసులం నిరవధిక దీక్ష చేపడతామని తెలిపారు మాపైన పోలీస్ శాఖ కి తప్పుడు సమాచారం ఇచ్చి కేసులు పెడతానని బెదిరింపులకు గురి చేస్తున్నాడు దొంగ పత్రాలు సృష్టించి మా మనోభావాలను దెబ్బతీస్తుండని మాల సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు ఇక్కడ పూర్తి పెరిగిన మా పైనే కేసులు పెడితే చూసి ఊరుకునేది లేదని ఈ సందర్భంలో తెలియజేశారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి న్యాయపరంగా సర్వే చేసి అధికారులకు నివేదిక ఇవ్వాలని మాల సంఘం సభ్యులు అధికారాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో సంఘ మహిళలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు సీసీరోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల.













**ఆలేరు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని పలు గ్రామలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను గురువారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. టంగుటూరు గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు బొమ్మలరామారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో ప్రహరి గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలేరు మండలంలోని శ్రీనివాసుపురం, శివాలాల్ తండా, మందనపల్లి, టంగుటూరు, శారాజీపేట, శర్బనాపురం, రాఘవపురం గ్రామాల్లో సిసిరోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోంద్రాజు వెంకటేశ్వరరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గ్యాదపాక దీప, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఊట్కూరి సురేష్ గౌడ్, మాజీ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దూడల అనిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, నాయకులు కంతి మధు, అందె అఖిల్, పర్రె రమేష్, కర్రె అజయ్, బంధారపు మధు, కడకంచి సిద్దులు, తాజా మాజీ ప్రజాప్రతిని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన ఉపేందర్ రెడ్డి





**ఆలేరు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కోటగిరి నరసమ్మ, కాంద్రాజ్ ఆజయ్యలు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గురువారం నాడు కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గ్యాదపాక దీప, నాయకులు ముద్దేపాక గణేష్, రజక సంఘం నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు అచ్చిని బిక్షపతి, గాజుల కరుణాకర్, కాంద్రాజ్ సురేష్, నరేష్, గ్రామ పుర ప్రముఖులు కొంతం స్వామి గౌడ్, కోటగిరి నరసయ్య గౌడ్, కట్కూరి పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వానికి, రాజు భవన్ కు మధ్యన ఉన్న దూరం.

## సామాజిక మాధ్యమాలలో పొంతనల్లేని కబుర్లు....

**ఆలేరు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తూ, ఇటీవల శాసనసభ సమావేశాలలో 42 శాతం రిజర్వేషన్ల కు ఆమోదం తెలుపుతూ, గవర్నర్, రాష్ట్రపతి, పార్లమెంటు ఆమోదం కోసం పంపిన విషయం తెలిసిందే. గవర్నర్, రాష్ట్రపతి, పార్లమెంటు ఆమోదం తెలపకుండా నాన్చుడు ధోరణితో ఉండడం వలన తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదనేది ప్రజలు అనుకుంటున్న విషయం. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజాప్రతినిధులు లేక, ప్రత్యేక అధికారుల చేతిలో గ్రామాలు, పట్టణాలు, ఎంపీపీ, జడ్పిటిసిలు ఉండడం వలన గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారనేది జగమెరిగిన సత్యం. 42 శాతం రిజర్వేషన్లను గవర్నర్ ఆమోదించారు అని సామాజిక మాధ్యమాలలో విస్తృత చెక్కర్లు కొట్టింది. మరికాసేపట్లోనే గవర్నర్ ఆమోదం పొందలేదు అనేది మరొక తీపి కవరు రావడంతో ఆశవాహులు నిరుత్సాహానికి లోనయ్యారు. బీసీ రిజర్వేషన్లపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని రాజ్ భవన్ వర్గాలు ప్రకటించాయి. కొన్ని గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలలో విలీనం చేస్తూ రాజ్ భవన్ నుండి జారీ చేసిన మెమోతో గందరగోళం నెలకొంది. బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్ ఇంకా పెండింగ్ లోనే ఉండడం జరిగింది.

# శ్రీశైలం ప్రాజెక్టు డిగ్రీ కళాశాలకుసుల్తాన్ చంద్ ద్రౌపతి దేవి ఎడ్యుకేషన్ పుస్తకాలు విరాళం



**శ్రీశైలం ప్రాజెక్ట్ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు డిగ్రీ ప్రభుత్వ కళాశాలకు సుల్తాన్ చంద్ ద్రౌపతి దేవి ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వారు విరాళంగా 45,750 రూపాయల విలువగల వాణిజ్య శాస్త్రానికి సంబంధించిన డిగ్రీ స్థాయి పుస్తకాలు మరియు భౌతిక శాస్త్రానికి సంబంధించిన పుస్తకాలను విరాళంగా పంపించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి హుస్సేన్ భాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పుస్తకాలను సుల్తాన్ చంద్ ద్రౌపతి దేవీ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారిని డాక్టర్ ఎం బుచ్చయ్య వైస్ ప్రిన్సిపల్ పలుసార్లు సంప్రదించి ఈ పుస్తకాలు డొనేట్ కొరకు కృషి చేశారని కళాశాల ప్రిన్సిపల్ వారినిఅభినందించారు. ఈ పుస్తకాలను కళాశాల విద్యార్థిని విద్యార్థులు మహోన్నతంగా ఉపయోగించుకోవచ్చని డిగ్రీ కళాశాల అధ్యాపకులకుచెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల తరపున సుల్తాన్ చందు ద్రౌపతి దేవి ఎడ్యుకేషను ఫౌండేషను వారికి పలుసార్లు సంప్రదించి డిగ్రీ కళాశాల చైతన్యవంతం కొరకు కృషి చేసిన వైస్ ప్రిన్సిపల్ బుచ్చయ్య వారికి,కృషి చేసినందుకు ప్రిన్సిపలు పి హుస్సేన్ భాష మరియు డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఆయనకుకృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ప్రిన్సిపల్ హుస్సేన్ భాష తెలిపారు

# ముద్రగడ పద్మనాభం ను కలిసిన పంతం



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి లో గురువారం రాజమహేంద్రవరం కి చెందిన పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంతం కొండలరావు మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు తో పంతం కొండలరావు కొంతసేపు రాజకీయాలపై చర్చించారు. కొండలరావు మాట్లాడుతూ తన తండ్రి ముద్రగడ పద్మనాభం రాజకీయ అనుభవాన్ని తీసుకుని నేటి రాజకీయాల్లో గిరిబాబు నడుచుకోవాలని సూచించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం లో ముద్రగడ పద్మనాభం చేసిన అభివృద్ధి నేటికీ ప్రజల్లో గుర్తుండిపోయేలా అభివృద్ధి పనులు చేసిన ఘనత ముద్రగడ పద్మనాభం కే దక్కుతుందన్నారు. గిరిబాబు రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించి దీవించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి సత్యనారాయణ, ఆర్యపురం బ్యాంక్ డైరెక్టర్ పడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ,మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని అంబేద్కర్ నగర్ నందు గల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గు రుకుల పాఠశాల (బాలురు) నందు హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఐటీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సమగ్ర ఐఈసీ ప్రచార రథం 2025 లో భాగంగా హెచ్ఐవీ, సుఖ వ్యాధులు, మత్తుపదార్థాల నియంత్రణపై గురువారం 0 అవగాహన సదస్సు నిర్వహించారు. హేండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రతినిధి పూర్ణకంటి తిరుమలయ్య మాట్లాడుతూ హెచ్ఐవీ, సుఖ వ్యాధుల పట్ల అవగాహన లేక అనేకమంది వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా బంగారు భవిష్యత్తును కోల్పోతారని అన్నారు. హెచ్ఐవీ అనేది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్ బాబు,పాఠశాల ఉపాధ్యాయులు, సంస్థ సిబ్బంది పీఈఎస్ నిరీక్షణ, మాభూని, ఎస్. విజయ్కుమార్,బి.అబ్రహాం, టి.వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.

# కిడ్నీ బాధితుడికి ఎస్ సేవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి చేయూత



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణలోని మసీద్ దగ్గర టీ స్టాల్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్న షేక్ మస్తాన్ అనే వ్యక్తి చాలా రోజుల నుండి టీ వ్యాపారం చేయుచున్నాడు. గత కొద్ది కాలంగా అతని భార్యకు గుంటూరు హాస్పిటల్ నందు డయాలసిస్ చెయించు చున్నాడు. ఇతడు కడుపేదవాడు. కేవలం టీ వ్యాపారం వల్ల మాత్రమే జీవనం సాగిస్తున్నాడు . చిరపరిచితుడు.యర్రగొండపాలెం 1977 -79లో ఇంటర్మీడియట్ చదివిన మా బేగ్ ప్రస్తుతం హైదరాబాద్ నందు ఎస్ సేవా ఫౌండేషన్ గా జి శ్రీను, సిహెచ్ చెన్నయ్య, షేక్ మునీర్, ఎం సలీం బెగ్, ఎం. సల్మాన్ బేగ్ మొదలగు 20 మంది సభ్యులతో కలిసి ఏర్పాటయి హైదరాబాద్ నందు ఎందరో అనాథలకు మరియు పాఠశాలలోని వివిధ విద్యార్థులకు నెలకు మూడు నాలుగు పర్యాయములు విరాళం అందిస్తూ తమ సహాయాన్ని చాటుతున్నారు. మా బేగ్ యర్రగొండపాలెము లోని ఆనాటి మస్తాన్ వలి యొక్క భార్యకు కిడ్నీ ఫెయిల్ అయి ప్రస్తుతం గుంటూరు హాస్పిటల్ నందు డయాలసీస్ చేయించు కొంటున్నట్లు తెలుసుకొని హైదరాబాద్ లోని వారియొక్క ఎస్ సేవ ఫౌండేషన్ తరపున 10,000/- లను యర్రగొండపాలెం లోని తనమిత్రుల ద్వారా మస్తాన్ వలికి తనభార్య వైద్య ఖర్చుల నిమిత్తం ఆందజేశారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి బాధితులకు స్థానిక, స్థానికేతర స్వచ్ఛంద సంస్థలు తమ సహాయ సహకారములను కూడా అందించ వలసినదిగా కోరారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**మోటకొండూర్ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని అరే గూడెం గ్రామానికి చెందిన కొల్లూరి పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గురువారం నాడు కాంగ్రెస్ నాయకుల ద్వారా పోచయ్య నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్, ఉపాధ్యక్షులు కొల్లూరి సంజీవ, పేరబోయిన చంద్రయ్య, మాజీ అధ్యక్షులు కొల్లూరి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మారబోయిన బాల సిద్ధులు, కార్యదర్శి బొల్లా వెంకటేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొల్లూరి హరిబాబు, సీనియర్ నాయకులు బరిగేల నరసింహులు, పల్లె మల్లయ్య, మరబోయిన ఎల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొల్లూరి ఉదయ్ కుమార్, జానీ ప్రసాద్, చందు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం... తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్,





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జరిపేటి జైపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను గురువుగా భావించాలని సత్యం సేవా క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలని ఆయన సూచించారు, ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించిన వారే కలెక్టర్. ఎస్పీలు. ఉపాధ్యాయులు. రాష్ట్రపతి పదవులు పొందారని ఆయన గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించిన వారికి ఉన్న భూములు సైతం అమ్ముకోవాల్సిందేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కార్పొరేటర్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడికి గురి చేస్తున్నాయని విద్యార్థులు శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యావంతులుగా మారాలని కోరారు. అనంతరం అధ్యాపకులకు జరిపేట జైపాల్ చైర్మన్ చేతుల మీదుగా షీల్డ్ అందచేయడం జరిగింది

అఖండ భూమి

శుక్రవారం 12-09-2025

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం
# అందజేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్



**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని మోదుగుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మామిడి శంకర్ రెడ్డి, కృష్ణారెడ్డిల మాతృమూర్తి నీలమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గురువారం నాడు పార్టీ నాయకుల ద్వారా నీలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తదనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోలిపురం తిరుమలరెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు మల్లెపూల ఉపేందర్, మండల నాయకులు సోలిపురం ఎల్లారెడ్డి, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ మామిడి రామిరెడ్డి, నాయకులు సాంబా రెడ్డి, అంజిరెడ్డి, ముత్యం రెడ్డి, సోలిపురం వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, మామిడి చెన్నారెడ్డి, నీలమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా
# విశ్వనాథం గౌడ్ నియామకం....



**ఆలేరు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బైరి విశ్వనాథం గౌడ్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సర్వాయి పాపన్న మోకు దెబ్బ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ గురువారం నాడు నియామక పత్రాలను జారీ చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని అప్పగించిన వ్యవస్థపక అధ్యక్షులు వీరస్వామి గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం, హక్కులను సాధించుకునేందుకు నిరంతరం కృషి చేస్తూ, సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నేతలు విశ్వనాథం గౌడు కు శుభాకాంక్షలు తెలిపారు...

# జాతీయస్థాయి పోటీల్లో ఎంపికైన గడాల అనిత



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ జాగర్యాల్ గ్రామానికి చెందిన మార్మూల గ్రామంలో పుట్టి జాతి స్థాయిలో ఎంపిక కావడం సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు దేశానికి మంచి పేరు తీసుకురావాలని కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఈ నెల సెప్టెంబర్ 9, 10 తేదీలలో నిర్వహించిన స్టేట్ లెవెల్ ఆల్ ఇండియన్ సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ కుస్తీ పోటీలలో ( విభాగంలో నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ జగరియల్ గ్రామానికి చెందిన శ్రీమతి గడల అనిత ఉత్తమ ప్రతిభ కనబరిచి(%ఞ్ఱశీఞ్రీ శ్రీవజవశ్రీ%) జాతీయ స్థాయి పోటీలకు ఎన్నిక కావడం జరిగింది గడల అనిత ను కుటుంబ సభ్యులు మరియు శ్రేయోభిలాషులు గ్రామ ప్రజలు అభినందించరు??

# 35వ సబ్ జూనియర్ కబడ్డీ ఎంపికను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి....

క్రీడాకారులకు ఫ్రెండ్స్ క్లబ్ సూచన....



**ఆలేరు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** 35వ సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక సెప్టెంబర్ 14న ఉదయం 10 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య చెప్పారు. గురువారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 35వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఎంపికల కోసం హాజరయ్యే క్రీడాకారులు 55 కిలోల లోపు ఉండి, 16 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని అన్నారు. నవంబర్ 30 2009 తర్వాత జన్మించిన వారు ఉండాలని చెప్పారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, ఎస్ఎస్సి మెమో, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కల్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారని అన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని సమాచారాల కోసం చరవాణి 9848387964, 9182632738 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు....

# ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం జరిపిన గంగుల సంతోష్ కుమార్



**ప్రతినిధి ముఖేడ్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ మండల పరిషత్ కార్యాలయంలో భీమ్గల్ మండలంలో అధిక వర్షపాతం మూలంగా ఇసుక మేటలు వేసిన భూములలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనుల గురించి మండల అగ్రికల్చర్ అధికారి మరియు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించినారు ఈ సమీక్షలో క్రింది అంశాలు చర్చించినారు మండలంలో 124 మంది రైతుల భూములలో సుమారు 85 ఎకరాలలో ఇసుక మెటల్ వేసినాయని అగ్రికల్చర్ అధికారుల యొక్క నివేదిక ఆధారంగా ఉపాధి హామీ పథకంలో వెంటనే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభించాలని తెలిపినారు అగ్రికల్చర్ అధికారులు మరియు ఉపాధి హామీ సిబ్బంది ఉమ్మడి సర్వే చేసి వాస్తవస్థితిగతులను నివేదిక ఇవ్వాలని తెలియజేయడం జరిగింది భీమ్గల్ కప్పల వాగు సమీపంలో ఉన్న పొలాలన్నీ ఇసుకతో నిండిపోయిన దీనికి రైతుల నుండి వారి అంగీకారం తీసుకొని పనులు ప్రారంభించాలని మరియు వ్యవసాయ శాఖ సమన్వయంతో పనులు చేపట్టాలని తెలిపినారు ఈ సమావేశంలో అగ్రికల్చర్ అధికారి లావణ్య గారు మరియు ఉపాధి హామీ ఏపీవో జీనర్సయ్య ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పూర్ణచంద్ మరియు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# అటవీ శాఖ సిబ్బంది అధైర్యపడవద్దు ఘనంగా అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం...

కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారి భోగా నిఖిత కామారెడ్డి :...



**సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా అటవీశాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం రోజున జిల్లా ఆటవిశాఖ కార్యాలయంలో గురువారం జిల్లా అటవీ శాఖ అధికారిణి భోగా నికిత అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అటవీశాఖ అమరవీరుల సంరక్షణలో ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. సిబ్బంది ఎవరు కూడా అధైర్య పడవద్దని ఏవైనా సమస్యలు ఎదురైతే సమిష్టిగా ఎదుర్కోవాలని ఆమె సూచించారు. అనంతరం కామారెడ్డి పట్టణంలో ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ డివిజన్ అధికారి రామకృష్ణ బాన్సువాడ అడవి డివిజన్ అధికారి సునీత,జిల్లా రేంజ్ అధికారులు హబీబ్,రమేష్, వాసుదేవ్, చరణ్ తేజ, హిమ చందన, రవికుమార్, సంతోష్, జె ఎఫ్ ఓ జిల్లా అధ్యక్షులు శ్రీమతి సుల్తానా జిల్లా అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకేసారి వరి నాటు వేసి, ఆరుసార్లు కోసుకునే విత్తనాల ప్రయోగం

17 దేశాలతో పాటు మనదేశంలో తమిళనాడు, ఒడిశాలలో ప్రయోగాత్మక సాగుకు శ్రీకారం చుట్టిన వ్యవసాయ శాస్త్రవేత్తలు...



**హైదరాబాద్ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఒక్కసారి వరి నాట్లు వేసి, మూడు సంవత్సరాల లో ఆరుసార్లు పంట కోసుకునే రోజులు రానున్నాయి. ఇలాంటి మరిన్ని పెరేన్నీయల్ రైస్ (పిఆర్) అని వ్యవసాయ శాస్త్రాలు చెబుతున్నారు. ఈ విలక్షణ వరి వంగడాలను ఇప్పటికే రూపొందించుకున్న చైనా గత ఏడు సంవత్సరాలుగా తాగును చేసి, ఉత్పత్తిని పొందింది. ఈ విధానంలో సాగు చేయడం వలన రైతులకు 40 శాతం ఖర్చులు తగ్గి, నికర లాభం పెరుగుతుందని చెప్పారు. పనిలో పనిగా భూసారం, జీవవైవిధ్యం కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా తదితర దేశాలలో ఏటేటా (పిఆర్) వరి సాగు ఇప్పటికే విస్తరిస్తోంది. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఏఆర్) సైతం దీనిపై తాజాగా దృష్టి సారించింది. ఫార్మింగ్ సిస్టం జనరల్ తాజా సంచికలో భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ కుమార్ షణ్ముగం రాసిన అధ్యయన పత్రం ఆధారంగా ప్రత్యేక కథనాన్ని రూపొందించారు. రైతులకు ఖర్చులు పెరిగిపోవడం, ఆదాయం తగ్గడం, నీతి అవసరాలు పెరగడం, భూసారం క్షీణించడం, హరితగృహ వాయువులతో పర్యావరణానికి తీరని హాని జరుగుతుందని అన్నారు. ఇలాంటి సమస్యలు ప్రస్తుతం భారత దేశంలోని వరి వ్యవసాయాన్ని వేధిస్తున్న ప్రధాన సవాళ్లు, ఈ సమస్యలను ఏక కాలంలో పరిష్కరించేందుకు అద్భుతమైన పేరెన్నియల్ రైస్ వంగడాలను చైనా శాస్త్రవేత్తలు రూపొందించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ వరి వంగడాలను చైనా రైతులు గత ఏడు సంవత్సరాలుగా సాగు చేస్తూ, మంచి ఫలితాలను సాధించారు. సాధారణంగా వరి పంటను ఒక్క సారి నాటితే, ఒక్కసారి మాత్రమే పంట రైతుల చేతికి వస్తుంది. అనంతరం రైతులు మళ్ళీ దుక్కి దున్ని, దమ్ము చేసి, నాట్లు వేస్తాం, కానీ పేరెన్నియల్ వంగడం ఒక్క సారి నాటితే వరుసగా ఆరు సార్లు వరి పంటను రైతులు సొంతం చేసుకోవచ్చు. పటిష్టంగా ఉండే కుదుళ్ల పంట కోసిన తరువాత మళ్ళీ చిగురించి, పిలకల్ని మొదటి పంట తరహాలోనే ఏపుగా పెరగడం పిఆర్ 23 వంగడం ప్రత్యేకత.....

# 15న కామారెడ్డి లో నిర్వహించే బీసీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలి







గత ప్రభుత్వ పాలకుల వల్ల బీసీలు మరింత వెనుకబడ్డారు..

కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించకపోవడంతోనే అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టాం..

టిఆర్ఎస్, బిజెపిలు రెండు ఒకటే..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 15 న కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బీసీ డిక్లరేషన్ సభకు లక్షలాదిమంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ లు అన్నారు. గురువారం కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ, బిబిపేట్, భిక్కనూరు మండలాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీ కులాల జనగణనతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు తేల్చిందని అన్నారు. అత్యధికంగా ఉన్న బీసీలను దృష్టిలో ఉంచుకొని కనీసం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అందించాలని ఉద్దేశంతో కామారెడ్డి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ హామీని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి కేంద్రానికి సిఫార్సు చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలపై వివక్ష చూపి అమలు చేయడంలో విఫలమైందని దుయ్యబట్టారు. ఏదో సాకుతో బీసీల కు న్యాయంగా కల్పించే రిజర్వేషన్లను అడ్డుకునేందుకు ప్రయత్నం చేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే జరిపి బీసీల లెక్కను తేల్చకుండానే వారికి అన్యాయం చేసిందని అన్నారు. టబీ ఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని అన్నారు బీసీలపై కపట ప్రేమ చూపుతూ వారికి న్యాయంగా లభించే స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ రంగాలలో పరోక్షంగా అడ్డుకుంటుందని అన్నారు. దళితులకు బీసీలకు కాంగ్రెస్ పార్టీతోనే సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలను అర్హులకు అందించడమే లక్ష్యంగా పనిచేసి అమలు చేయడంలో ముందుంది అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కి భరోసా అందిస్తే వారికి వెంట అంటూ ఉంటుందని గుర్తు చేశారు. బహుజనుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశలోకి తీసుకెళ్తుందని అన్నారు. ఈనెల 15 నా కామారెడ్డి లో నిర్వహించే బీసీ డిక్లరేషన్ సభకు లక్షలాది మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సభను విజయవంతం చేసేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్కసారి వరి వేస్తే ఆరు సార్లు కోత...

17 దేశాలతో పాటు తమిళనాడు, ఒడిశాలో ప్రయోగాత్మక సాగుకు శ్రీకారం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఒక్కసారి నాట్లేసి మూడేళ్లలో వరుసగా ఆరు సార్లు పంట కోసుకునే రోజులురానున్నాయి. ఇలాంటి వరిని 'పెరెన్నియల్ రైస్'(పీఆర్) అంటున్నారు. ఈ విలక్షణ వరి వంగడాలను రూపొందించుకున్న చైనా ఏడేళ్లుగా సాగు చేస్తోంది. ఉత్పత్తి ఖర్చులు 40% మేరకు తగ్గుతాయి. నికరలాభం పెరుగుతుంది.. పనిలో పనిగా భూసారం, జీవవైవిధ్యం కూడా పెరుగుతుంది. చైనా తదితర దేశాల్లో ఏటేటా పీఆర్ వరి సాగు విస్తరిస్తోంది. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) కూడా దీనిపై తాజాగా దృష్టి సారించింది. 'ఫార్మింగ్ సిస్టం' జర్నల్ తాజా సంచికలో భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్ షణ్ముగం రాసిన అధ్యయన పత్రం ఆధారంగా ప్రత్యేక కథనం. ఖర్చులు పెరిగిపోవటం, ఆదాయం తగ్గిపోవటం, నీటి అవసరాలు పెరగటం, భూసారం క్షీణించటం, హరితగృహ వాయువులతో పర్యావరణానికి తీరని హాని జరగటం.. ఇవీ ప్రస్తుతం మన దేశంలో వరి వ్యవసాయాన్ని వేధిస్తున్న సవాళ్లు. దాదాపు ఈ సమస్యలన్నిటికీ ఏకకాలంలో చెక్ పెట్టే అద్భుతమైన 'పెరెన్నియల్ రైస్' వంగడాలను చైనా శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ వరి వంగడాలను చైనాలో రైతులు ఏడేళ్లుగా సాగు చేస్తున్నారు. సాధారణంగా వరి పంటను ఒక్కసారి నాటితే ఒక్కసారే పంట చేతికి వస్తుంది. తర్వాత సీజన్లో మళ్లీ దున్ని, దమ్ము చేసి, నాట్లు వేసుకుంటున్నాం. ఈ వంగడం ఒక్కసారి నాటితే చాలు. మొత్తంగా చూస్తే పీఆర్ వరుసగా 6 సీజన్లలో తిరిగి పెరిగే వరి పంటను కోసుకోవచ్చు. పటిష్టంగా ఉండే కుదుళ్ల పంట కోసిన తర్వాత మళ్లీ చిగురించి, పిలకలన్నీ మొదటి పంటలాగే ఏపుగా పెరగటం పీఆర్23 వంగడం ప్రత్యేకత.

# బాబోయ్.. ఈ ఖర్చులు భరించలేం!

ఎండీ, వరల్డ్‌ప్యానెల్ బై న్యూమరేటర్ (దక్షిణాసియా)

ఖర్చుల పెరుగుదల ఇలా (త్రైమాసిక వ్యయం)

| ఏడాది | గ్రామీణ | పట్టణ |
|---|---|---|
| 2022 | రూ. 36,104 | రూ. 52,711 |
| 2024 | - | రూ. 64,583 |
| 2025 | రూ. 46,623 | రూ. 73,579 |

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నిత్యావసరాలూ కొనలేకున్నాం దేశంలో 58 శాతం మంది ప్రజల అభిప్రాయమిదే మూడేండ్లలో ఏకంగా 33 శాతం పెరిగిన కుటుంబాల ఖర్చులు ధరాఘాతంతో చితికిపోయామని చెప్పిన 59 శాతం మంది అత్యవసరమైన వస్తువులనే కొంటున్నామన్న 80% మంది 'వరల్డ్ ప్యానెల్ బై న్యూమరేటర్' తాజా సర్వేలో వెల్లడి కేంద్రంలోని ఎన్డీయే పాలనలో ధరాఘాతంతో పేద, మధ్యతరగతి ప్రజల జీవనం అస్తవ్యస్థమైంది. ద్రవ్యోల్బణం నియంత్రణలో మోదీ సర్కారు వైఫల్యం.. సామాన్యుడి బతుకు చిత్రాన్ని ఛిద్రం చేస్తున్నది. గడిచిన మూడేండ్లలో ఇంటి ఖర్చులు భారీగా పెరిగిపోయాయని, నిత్యావసరాలను కూడా కొనలేకపోతున్నామని దేశంలోని 58 శాతం మంది ప్రజలు లబోదిబోమంటున్నారు. పొదుపు మాట అటుంచితే, పిల్లల స్కూల్ ఫీజుల కోసం కొత్తగా అప్పులు చేయాల్సిన దుస్థితి వాటిల్లిందని మెజార్టీ ప్రజలు వాపోతున్నారు. ఈ మేరకు మార్కెట్ రిసెర్చ్ సంస్థ 'వరల్డ్ ప్యానెల్ బై న్యూమరేటర్' తాజా సర్వేలో వెల్లడించింది. మూడేండ్లలోనే పైపైకి ద్రవ్యోల్బణం కట్టలు తెంచుకోవడంతో నిత్యావసరాల కోసం చేసే ఖర్చులు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఒక్క

# కామారెడ్డి బహిరంగ సభపై మినిస్టర్ క్వార్టర్స్ లో సమీక్ష సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, అసెంబ్లీలో బిల్లు పెట్టడం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. గురువారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క) ,కొండా సురేఖ , వాకిటి శ్రీహరి , వివేక్ వెంకటస్వామి , ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డితో కలిసిఈ నెల 15వ తేదీన కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డి బహిరంగ సభలో బీసీ కుల గణనపై ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సాధించే విధంగా చర్చించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లను బీసీలకు కేటాయిస్తూ అసెంబ్లీ తీర్మానిస్తే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అడ్డుకుంటోందనీ దుయ్యబట్టారు. ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే ప్రతిష్టాత్మక బహిరంగ సభను విజయవంతం చేయడానికి అవసరమైన కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.

## "సైబర్ నేరాల నివారణకు
# అవగాహనే ప్రధాన ఆయుధం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ అందరికీ ఈ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ వారు అందించిన టీ-షర్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేశ్ చంద్ర, మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రతి పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం. సైబర్ నేరాలను అరికట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం అభివృద్ధి చేసుకోవాలి. ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణుల బృందం ప్రజలకు మార్గదర్శనం చేయాలి. ప్రజలకు తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. 1930 నంబర్ లేదా www.cybercrime.gov.in ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలనే విషయాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి. సైబర్ నేరాల్లో గోల్డెన్ అవర్ ఎంతో కీలకం. మోసానికి గురైన వెంటనే సమాచారం ఇస్తే, డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తెలియని వ్యక్తులకు ఓటిపిలు చెప్పవద్దు, తెలియని లింకులు లేదా అప్లికేషన్లు మొబైల్‌లో వినియోగించవద్దు, సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇట్టి కార్యక్రమంలో, ఎల్లారెడ్డి డిఎస్పి యస్ శ్రీనివాస్ రావు, సైబర్ క్రైమ్ జిల్లా నోడల్ ఆఫీసర్ టి. శ్రీధర్ మరియు సైబర్ వారియర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి తెలంగాణ గవర్నర్ గుడ్ న్యూస్.. బీసీలకు 42 శాతం సక్సెస్...



**హైదరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కే.బి. రాజు. గ్రూప్ 1 వివాదంలో పీకల్లోతు కూరుకుపోయిన రాష్ట్ర ప్రభుత్వానికి గుడ్ న్యూస్. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రిలీఫ్ ఇచ్చారు. కొద్దిరోజులుగా స్థానిక ఎన్నికలకు సంబంధించి బీసీలకు 42 రిజర్వేషన్ ఉండాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా శాసనసభలో తీర్మానం కూడా చేసింది. ఈ తీర్మానాన్ని గవర్నర్ కు పంపించింది.వాస్తవానికి మనదేశంలో రిజర్వేషన్లు 50% మించ కూడదు. తమిళనాడు రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి కాబట్టి అక్కడ మాత్రం ఈ నిబంధన వర్తించదు. కానీ మిగతా రాష్ట్రాలలో అలా ఉండదు. అయితే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించారు. దీనికి తగ్గట్టుగానే శాసనసభలో తీర్మానాన్ని రూపొందించారు. ఈ తీర్మానంపై భారత రాష్ట్ర సమితి పెదవి విరిచింది. ఇది అయ్యే పని కాదని.. బీసీలను ముంచే కుట్ర అని ఆరోపించింది. కానీ ఈ వ్యవహారంలో తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత మాత్రం ప్రభుత్వానికి సానుకూలంగా మాట్లాడారు. తాను బీసీలకు అండగా ఉంటానని.. 42 శాతం రిజర్వేషన్ ప్రతిపాదిస్తూ ప్రభుత్వం పంపించిన తీర్మానానికి సంఘీభావం తెలుపుతానని ప్రకటించారు. ఏనాడైనా సరే గులాబీ పార్టీ కూడా తన లైన్ లోకి రావాలని స్పష్టం చేశారు. నాడు ఆమె చేసిన వ్యాఖ్యలను గులాబీ పార్టీ నాయకులు ఖండించారు. ఆమె కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కానీ చివరికి కవిత చెప్పిన మాటలే నిజమయ్యాయి. ఆమె దారిలోకి గులాబీ పార్టీ రావాల్సిన అవసరం ఏర్పడింది.

# స్వీపర్ల వేతనాలను వెంటనే చెల్లించాలి

అధికారులు వెంటనే కంటిన్యూషన్ సర్టిఫికెట్ ను సమర్పించాలి



**సూర్యాపేట, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గత ఐదు నెలలుగా ప్రభుత్వ స్వీపర్ల కు వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్వీపర్ల సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జానకి, జిల్లా అధ్యక్షులు నార్ల పరశురాములు అన్నారు. గురువారం స్థానిక జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న జిల్లా స్వీపర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వేతనాలు పెంచాలని 85 రోజుల పాటు ధర్నా చేయగా వచ్చిన ప్రభుత్వం 1600లు ఉన్న వేతనాన్ని 5200 చేసిందన్నారు. అయినప్పటికీ ఆ వేతనం సరిపోవడం లేదని ప్రభుత్వ ప్రకారం కనీస వేతనం 19 వేలు చెల్లించాలన్నారు. కంటిన్యుయేషన్ సర్టిఫికెట్ ఇస్తే తమకు వేతనాలు చెల్లిస్తామంటున్నారని కంటిన్యూషన్ సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంటిన్యూషన్ సర్టిఫికెట్ వెంటనే అందజేసి మాకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. జిల్లా అధికారులు కలుగజేసుకొని తమకు వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ల సంఘం నాయకులు సైదులు, నర్సిరెడ్డి, నాగేశ్వర్ రావు, వెంకన్న, శంకర్, లాలు, యాగయ్య, లచ్చిరాం, వీరయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 12-09-2025

# కమ్యూనిస్టు పార్టీలు ఏకమై ఐక్య ఉద్యమాలు చేయాలి

"తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాదులు

తెలంగాణ అమరుల చరిత్రను భావి తరాలకు6 తెలియజేసేందుకే వారోత్సవాలు

పేటలో ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు



**సూర్యాపేట, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** దేశంలో కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత లోపించడంతో భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ మతోన్మాదులు రాజ్యమేలుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను గురువారం స్థానిక కామ్రేడ్ ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం 4వేల మంది బలిదానాలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా మతోన్మాద బిజెపి ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసమే సిపిఐ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 500 సంస్థానాలను విలీనం చేయడంతో పాటు పదిలక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఎందుకు సంకోచిస్తుందో సమాధానం చెప్పాలని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో లేని బిజెపి ఆర్ఎస్ఎస్ సహకారంతో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా హైదరాబాదులో కార్యక్రమాన్ని నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. నిజం రాజులు ప్రతిదానికి పన్నులు వేస్తే నేడు ప్రభుత్వం ఒకే దేశం ఒకే ప్రజ ఒకే పన్ను పేరుతో జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. జీఎస్టీ స్లాబులను తగ్గించి ఏదో గొప్పగా జీఎస్టీ తగ్గించామని ఓట్ల కోసం ప్రచారం చేసుకుంటుందన్నారు. తెలంగాణలో రైతులు యూరియా కోసం అవసర పడుతున్నారని దీనికి కారణం బిజెపి ప్రభుత్వమే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి సరిపడా యూరియా ఎరువులు ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేసేందుకు కమ్యూనిస్టులు కలసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు చామల అశోక్ తల్లిదండ్రులు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు చామల లచ్చయ్య(సి ఎల్) విజయలక్ష్మి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటు సీనియర్ నాయకులు ఖమ్మంపాటి అంతయ్యఉన్న చేతులమీదుగా సిపిఐ జెండాను ఆవిష్కరింపజేశారు ఈ కార్యక్రమంలో... పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్లంల యాదగిరి, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ఖమ్మం పార్టీ అంతయ్య, సీనియర్ పాతికేయులు దేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్, సిపిఎం జిల్లా నాయకులు బుర్రి శ్రీరాములు, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మం పార్టీ రాము, ఏఐటీయూసీ జిల్లా నాయకులు జి రాజారామ్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, ధరావత్ శివరాం, ప్రముఖ న్యాయవాదులు తలమల హస్సేన్, పెండ్ర కృష్ణ, గాలి కృష్ణ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, పొదిలి వెంకటమ్మ, చామల దమయంతి, వాడపల్లి వెంకన్న, ఐతరాజు లింగయ్య రిక్షా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతన్నలు







**ప్రతినిధి ముఖిద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గురువారం నాడు వ్యవసాయ శాఖ కార్యాలయంలో యూరియా కోసం వచ్చిన రైతులకు చుక్కెదురు అయింది యూరియా టోకెన్ల కోసం పడిగాపు కాస్తున్న మమ్మల్ని మేము గొడవకి దిగినమని పోలీస్ అని పిలిచి మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు యూరియా లేక బిలబిల్లాడిన ఏ ఓ మేడం నేను భీమ్గల్ కి ఇంచార్జ్ అని నా డ్యూటీ బాల్కొండ అని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు యూరియా బస్సులు వస్తే ఇస్తామని ధాటిగా చెబుతున్నారు రైతుల పట్ల ప్రభుత్వానికి ఎటువంటి పట్టి లేదని వ్యవసాయ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వంలో యూరియా కుర్త లేనిది ఇప్పుడు ఎందుకు ఉందని సవాల్ చేస్తున్నారు దీనికి అధికారులు జవాబు చెప్పదండికి నిరాకరిస్తున్నారు యూరియా కోసం మేము మా పనులు వదిలేసి ఇక్కడికి వచ్చి టోకెన్ కోసం జాగా ఆపడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు మాత్రం మా బాధని పట్టించుకోవడంలేదని వ్యవసాయ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇక్కడున్న నాయకులు వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చి మా సమస్య అడిగి అధికారులతో సమక్ష సమావేశం జరిపి రైతులకు న్యాయం చేస్తే ఎంతో బాగుండదని రైతులు కోరుతున్నారు కానీ భీంగల్ లో ఏ నాయకుడుగా రైతుల బాధ పట్టించుకోవడంలేదని బాధపడి చెప్పున్నారు సమయానికి యూరియా అందకపోతే వ్యవసాయ పొలాలకు రోగం వచ్చే ప్రమాదం ఉందని అందుకే మేము ఈరోజు వ్యవసాయ శాఖ అధికారులని గట్టిగా అడగడం జరిగింది దురదృష్టం ఏందంటే అధికారులు సమాధానం చెప్పకుండా పోలీస్ శాఖకు సమాచారమిచ్చి మమ్మల్ని బయట తరలించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులకు న్యాయం ఎప్పుడూ జరుగుతుందని వ్యవసాయ రైతులు ఎప్పుడు నిరాశనే పడతారని పలు రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు అధికారులు సరైన సమాధానం ఇవ్వకుండా బెదిరిస్తున్నారని వ్యవసాయ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లారీ రాకపోతే దానికి మేం బాధ్యులం కాదని అధికారులు వ్యవసాయ రైతులకు సమాధానం ఇచ్చారు ఇప్పటికైనా ప్రభుత్వం మా బాధని అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని రైతు సంఘాల సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# నేపాల్ హింసలో చిక్కుకున్న 215 మంది తెలుగువారి రక్షణలో నారా లోకేష్ కృషి ప్రశంసనీయం: ఎమ్మెల్యే మిర్యాల శిరీష



**రంపచోడవరం, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా నేపాల్‌లో ఉధృతమవుతున్న ఆందోళనలు, హింసాకాండలో చిక్కుకుపోయిన తెలుగువారిని సురక్షితంగా స్వస్థలాలకు చేరవేయడంలో నారా లోకేష్ చేసిన కృషి అపారమని ఎమ్మెల్యే మిర్యాల శిరీష అభిప్రాయపడ్డారు. తెలుగువారికి ఎప్పుడైనా ప్రమాదం తలెత్తినా ముందడుగు వేసి వారిని కాపాడే ధైర్యసాహసాలు ఆయన నాయకత్వానికి ప్రత్యేకత అని శిరీష అన్నారు. నేపాల్‌లో తెలుగువారు చిక్కుకున్నట్లు సమాచారం అందిన వెంటనే అనంతపురం పర్యటనను రద్దు చేసి, అమరావతికి హుటాహుటిన చేరుకొని సహాయక చర్యలు చేపట్టడం లోకేష్ మానవతా దృక్పథాన్ని స్పష్టంగా చాటిందని పేర్కొన్నారు. బాధితులతో నేరుగా మాట్లాడి ధైర్యం చెప్పడం, లోకేషన్ కోఆర్డినేట్లతో మ్యాప్ సిద్ధం చేయించడం, ఢిల్లీలోని ఏపీ భవనంలో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం వంటి చర్యలతో ఆయన వేగవంతంగా స్పందించారని వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ సుమారు 215 మంది తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించడంలో లోకేష్ కీలకపాత్ర పోషించారని, ఇది ప్రతీ తెలుగు కుటుంబానికి గర్వకారణమని ఎమ్మెల్యే శిరీష అన్నారు. ఇక కంబోడియా సైబర్ స్కామ్ నుంచి యువకుల రక్షణ, ఉత్తరాఖండ్ వరదలు, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారి సహాయం వంటి ఉదాహరణలు కూడా లోకేష్ మరియు చంద్రబాబు చేసిన మానవతా కృషికి నిదర్శనాలని ఆమె గుర్తు చేశారు. అయితే, నేపాల్ ఘటనపై సీఎం జగన్ కనీస స్పందన చూపకపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆమె విమర్శించారు. ప్రజల కష్టసమయంలో పక్కన నిలబడటం ప్రతి ప్రభుత్వానికి ప్రాధాన్యత కావాలని సూచించారు. "తెలుగువారు ఎక్కడ కష్టాల్లో ఉన్నా వారి వెన్నంటి నిలబడేది తెలుగుదేశం పార్టీనే అనే నిజాన్ని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది" అని ఎమ్మెల్యే మిర్యాల శిరీష స్పష్టం చేశారు.

# సర్వకాల సర్వావస్థల్లో ప్రజల సంతోషం.. రక్షణే తనకు ముఖ్యమని లోకేశ్ నిరూపించారు : ప్రత్తిపాటి

ప్రజలు ఏమైపోతే మాకేమీ..రాష్ట్రం ఎటుపోతే తమకేమీ అనుకున్న గత పాలకులు.. ప్రజలతోనే తాము.. వారికోసమే మేము అంటున్న టీడీపీ నాయకత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి

**చిలకలూరిపేట సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నేపాల్ హింసాకాండలో చిక్కుకున్న తెలుగువారిని కాపాడటంలో యువనేత, మంత్రి నారాలోకేశ్ చూపిన చొరవ, ముందుచూపుతో ఆయన వ్యవహరించిన తీరు నిజమైన నాయకత్వ లక్షణానికి ప్రతీక అని చెప్పాలి. ఒకవైపు రాష్ట్రప్రజలంతా కూటమి ప్రభుత్వం అమలుచేసిన సూపర్ -6 పథకాల సంతోషంలో ఉండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లు అనంతపురం విజయోత్సవసభలో తలమునకలై ఉన్నవేళ, మంత్రి నారాలోకేశ్ తన ధర్మాన్ని నిర్వర్తించడంలో కృతకృత్యులయ్యారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుప్రజల సంతోషం..సంక్షేమంతో పాటు, వారి రక్షణ, యోగక్షేమాలే తమకు ముఖ్యమని నిరూపించుకుంది తెలుగుదేశం నాయకత్వం. గతంలో చంద్రబాబు ఉత్తరాఖండ్ లో చిక్కుకున్న తెలుగువారిని రాష్ట్రానికి తరలించేవరకు నిద్రాహారాలు లేకుండా పనిచేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అటుపార్టీని, ఇటు ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న లోకేశ్, పనితీరు, పట్టుదలలో తండ్రికి తీసిపోనని నిరూపించుకున్నారు. వివిధ కారణాలతో నేపాల్ వెళ్లి, అక్కడ తలెత్తిన ప్రజాఉద్యమం హింసాత్మకంగా మారిన తరుణంలో ఎటూరాలేక చిక్కుకుపోయి, ప్రాణభయంతో అల్లాడుతున్న200లకు పైగా తెలుగుప్రజలతో నేరుగా మాట్లాడి, వారికి ధైర్యాన్నిచ్చారు లోకేశ్. 10వ తేదీ ఉదయం నుంచి 11వ తేదీ రాత్రి వరకు అటు కేంద్రప్రభుత్వం, ఇటు నేపాల్ లోని భారతీయ రాయబార కార్యాలయం ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతూ, సహచర మంత్రులతో కలిసి తెలుగు ప్రజల్ని సురక్షితంగా స్వస్థలాలకు తరలించడంలో లోకేశ్ నిజంగా విజయం సాధించారు. తన ముందుచూపు, ఆలోచనలు, పనితీరు, నాయకత్వ



పటిమలో తండ్రికి తగ్గ తనయుడిగా భావి పాలకుడిగా లోకేశ్ రాష్ట్రప్రజల మనసులు గెలిచారు... గెలుస్తూనే ఉంటారు. ప్రజలు ఏమైపోతే మా కేమీ.. ప్రాజెక్ట్ గేట్లు తెగిపోయి కొట్టుకపోతే మాకేమీ..కల్తీసారా, కల్తీ మద్యానికి బలైతే తమదేం పోయింది..తాము మాత్రం ప్యాలెస్ లు దాటి బయటకు రాము అన్న గత పాలకులకు, ప్రజల రక్షణ కోసం సర్వకాల, సర్వావస్థల్లో అండగా ఉండే టీడీపీనాయకత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజలకోసం.. ప్రజలకొరకు.. ప్రజలచేత... నిత్యం ప్రజలతోనే అనే నాయకులే తమకు కావాలి..వారినే గెలిపిస్తామనే గట్టి నమ్మకంతో ఉండాలి. అప్పుడే ఆంధ్ర రాష్ట్రం ప్రగతికి చిరునామాగా,... 5 కోట్ల ప్రజానీకం ప్రశాంతంగా పదికాలాల పాటు సంతోషంగా ఉంటారు.అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# పశువైద్యుల నిర్లక్ష్యంతో ఆవు మృతి!



**అనంతగిరి, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కాశీపట్నం పంచాయతీ సారవనిపాలెం గ్రామం గిరిజన రైతు చింతల జయరాం కు చెందిన ఆవు పశువైద్యుల సిబ్బంది నిర్లక్ష్యం తో మృతి నట్లు బాధితుడు పాత్రికేయులకు సమాచారం అందించారు స్థానిక పశువుల సిబ్బంది కు పలుమార్లు సమాచారం అందించిన సరే పూర్తి నిర్లక్ష్యం వహించడంతో మా ఆవు మృతి చెందినట్లు గిరిజన రైతు లబో దిభో మంటున్నాడు ఈ ఆవు బ్రతికుంటే వచ్చే సంవత్సరం కాలం నాటికి పాలు ఇచ్చేదని పశు వైద్యుల నిర్లక్ష్యం తోనే మృతి చెందిందని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని నిర్లక్ష్యం వహించిన పశువైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

అనంతగిరి విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహణ.



**అనంతగిరి, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండల కేంద్రం బాలికల ఆశ్రమపాఠశాల – 1లో వంతల భాస్కరరావు మాస్టర్అధ్యక్షతన జరిగిన అభినందన సన్మాన సభ ఘనంగా జరిగింది. కాగాముఖ్య అతిథిగా ప్రజాసంఘా నాయకుడు అనంతగిరి జడ్పీటీసీ దీసరిగంగరాజు..లిటోకూరు సర్పంచ్ కిల్లో మోస్య, పాల్గొన్నారు. ముఖ్య వక్తలు అవార్డ్ గ్రహీతలు శెట్టి రాంబాబు , నరాజీ మల్లేశ్వరరావు వారి సేవలను కొనియాడుతూ మరింత ఉత్తమ విద్యను గిరిజన విద్యార్థులకు అందించి భకవిష్యత్ లో జాతీయ ఉత్తమ ఉపధ్యాయులు కావాలని ముక్తకంఠం తో ఆకాంక్షించారు. ఈ సన్మాన అభినందన సభలో మండల విద్యాశాఖ అధికారులు కే.బాలాజీ, బి బి.నాగేశ్వరరావు , ప్రధాన ఉపాధ్యాయులు శ్యాంసుందర్, అప్పలస్వామి,మంగమ్మ, ఉపాధ్యాయులు, పడాల్,సుబ్బారావు, దేముడు,కొండబాబు, లక్ష్మణరావు, సుబ్బారావు(తెలుగు) నగేష్, రఘు,రాధికా, కమలకుమారి, కోటేశ్వరరావు, అర్జున్, అచ్చిబాబు,రఘు(పీడీ), ఈశ్వరరావు, ఎంఆర్సి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇ సైన్ స్కానింగ్ విధానం రద్దు చేయాలి .

ప్రభుత్వ విధానాలతో ప్రజలకు ఇబ్బందులు.

సర్వర్ ప్రాబ్లెమ్ ను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి .

రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వంతంగి వీరస్వామి గౌడ్.



**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఈ సైన్ స్కానింగ్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగించాలని సూర్యాపేట రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. గత పది రోజులుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం ఈ సైన్ స్కానింగ్ విధానం తీసుకురావడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పది నిమిషాల్లో పూర్తయ్యేది గంటన్నర పైగా సమయం వృధా అవుతుందని అన్నారు. ప్రభుత్వం తలా తోక లేని విధానాలు తీసుకోవడం వల్ల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలు సర్వర్ ప్రాబ్లం ఈ కేవైసీ స్కానింగ్ ప్రాబ్లం తో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని వాపోయారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నా రియల్ ఎస్టేట్ రంగం ప్రభుత్వ విధానాలతో ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అవుతుందని విమర్శించారు. గతంలో పదివేల రూపాయలు చెల్లించిన వారికి ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటికి కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏర్పడుతున్న సర్వర్ ప్రాబ్లం నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, రాపర్తి వెంకన్న గౌడ్, సరగండ్ల కోటేష్, గుమ్మడవెల్లి శీను, మధు, మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా వరస కథనాలకు స్పందించిన.., హైడ్రా కమిషనర్ రంగనాథ్...



**హైదరాబాద్ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు ఏకంగా ఏరులై పారి అండర్పాస్ రైల్వే బ్రిడ్జి లోకి ప్రవేశించడంతోపాటు నిండుకుండను తలపిస్తుంది, ఈ సమస్యను నేటి వరకు ఐదు కథనాలను మీడియా ద్వారా ప్రచురించడంతో కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకురావడంతో గురువారం ఆయన సిబ్బందిని పంపించి వర్షపు నీటిని తొలగిస్తున్నారు, ఇప్పటికే రెండు ఫీట్ల నీళ్లు తగ్గడంతో స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికే రెండు సైడ్లలో రెండు ఆయిల్ ఇంజన్లు ఒకవైపు మరోవైపు మరో ఆయిల్ ఇంజన్ ఫిట్టింగ్ చేసి పంపింగ్ చేస్తున్నారు. ఇదే రోజు రాత్రి 9 గంటల వరకు వర్షపు నీటిని పూర్తిగా తొలగించి వేస్తామని హైడ్రా సిబ్బంది తెలిపారు...

# మారూముల గ్రామాలకు సైతం రవాణా సౌకర్యం కల్పిస్తా

ప్రభుత్వ విప్ బీర్ల....



**ఆలేరు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలోని ప్రతి మారుమూలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం నాడు కూకట్పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామం వరకు నడిచే విధంగా ఆర్టీసీ అధికారులతో ఒప్పించి, ఏర్పాటుచేసిన బస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు బాకీ లక్ష్మీ రా మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తండా యాదగిరి గౌడ్, బంధారపు మధు గౌడ్, పర్న వేణుగోపాల్ రెడ్డి, బీమాగాని శ్రీనివాస్ గౌడ్, లగ్గాని కుమార్ గౌడ్, పాల సంఘం చైర్మన్ మద్దెపోయిన రాములు, నరసింహులు, అశోక్, బాలరాజు, మల్లయ్య, కొలిపాక సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు....

# పిడుగుపాటుకు పడి గేదె మృతి....



**భువనగిరి సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని అనంతరం గ్రామానికి చెందిన పాడి రైతు బిట్ల సంజీవ పాడి గేదె మృతి చెందింది. విషయం తెలిసిన రైతు కన్నీరు, మున్నీరు అయ్యారు. పాడి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేశారు....

# దంచి కొట్టిన వాన, బెంబేలెత్తిన ప్రజలు....

**ఆలేరు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు సాయంత్రం ఒక్కసారిగా వర్షం దంచి కొట్టడంతో ప్రజలు బెంబేలెత్తారు. ఒకానొక సమయంలో ఆకాశానికి చిల్లు పడిందా అని ప్రజలు ఆకాశం వైపు చూశారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రహదారులపై గల లోతట్టు వంతెనల పై నీరు ఉధృతంగా ప్రవహించడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. నీరు ప్రవాహించే ప్రాంతంలో పోలీసు సిబ్బందిని నియమించి, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రజలు ఆలేరు మున్సిపల్ కమిషనర్ చరవాణి నెంబర్ 9849292771, తహసిల్దార్ 8331997018, ఆలేరు ఎస్ హెచ్ ఓ 8712553595 నంబర్లను సంప్రదించగలరు....

# రాష్ట్ర బిజెపి అధ్యక్షులకు నాగలి బహూకరించిన నర్సీపట్నం నియోజవర్గ నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో గల భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం అనకాపల్లి జిల్లాలో జరుగు భారీ బహిరంగ సభకు హాజరై రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి నాగలి బహూకరణగా ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిగర్ల సతీష్ బోలెం శివ కోటిని శ్రీనివాస్ చింతాడ నుకేష్ నాతవరం మండలం సీనియర్ నాయకులు ఎల్ విక్రమ్ కిల్లాడ రజిని వానపల్లి భవాని తదితరులు నాగలే బహుకరణ చేసియున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం సౌకర్యార్థ కోసం కూటం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అందుకోసం ఉమ్మడి విశాఖ జిల్లాలో రైతుల సంక్షేపం కోసం కూటం ప్రభుత్వం పనిచేస్తుందని అందుచేత నాగలి బహికరణ చేశామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అల్లవరంలో ఓ మైనర్ బాలిక ఆత్మహత్య.

ప్రేమ వ్యవహారమే కారణమా



**అల్లవరం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** దేవగుప్తం గ్రామపంచాయతీ పరిధిలో నల్లగుంట గ్రామానికి చెందిన బండి ప్రణతి (16 ) ఐదు రోజుల క్రితం పురుగుమందు తాగి ఈరోజు కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందింది వివరాల్లోకి వెళితే ఎంట్రుకోన గ్రామానికి చెందిన మున్నా అనే అబ్బాయి తో ప్రేమ వ్యవహారం సాగింది. తనను పెళ్లి చేసుకోకపోవడం కారణంతోనే ఆ అమ్మాయి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# సీతారాం ఏచూరి కి ఘన నివాళి...



**దేవనకొండ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** సిపిఎం పార్టీ పూర్వ ప్రధాన కార్యదర్శి, ఉత్తమ పార్లమెంటేరియన్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా మండలంలోని తెర్నేకల్ సిపిఎం పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.... తెర్నేకల్ పార్టీ శాఖ కార్యదర్శి మహబూబ్ భాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ మాట్లాడుతూ... విద్యార్థి ఉద్యమంలో రాజకీయాలు మొదలుపెట్టిన కామ్రేడ్ సీతారం ఏచూరి దేశంలో అత్యంత కీలకమైన నాయకుడిగా ఈ రకమైన ప్రభావంతమైన పాత్ర పోషించాలని దేశంలో రోజురోజుకు పెరుగుతున్న మతతత్వ, కార్పొరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా, ఫాశిష్ట విధానాలకు వ్యతిరేకంగా నిరాకరమైన పోరాటాలు నిర్వహించారని దేశంలో ప్రతిపక్షాలన ఐక్యం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించే వారిని, ప్రభుత్వాల ఏకపక్ష విధానాలపై సమరశీల పోరాటాల నిర్వహించాలని వారు పేర్కొన్నారు. స్ఫూర్తిదాయకమైన పాత్ర దేశ రాజకీయాల్లో ఆయన పోషించాలని పేర్కొన్నారు, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన సీతారాం ఏచూరి స్ఫూర్తితో సిపిఎం పార్టీ కార్యకర్తలు పని చేయాలని వారు కోరారు వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బజారి, కె పి రాముడు, కట్లపరమేష్, శ్రీరాములు, దొడ్డప్ప, సుధాకర్ రవీంద్ర, నాగేంద్ర,బడే సాహెబ్ నాగేష్,శాంతి రాజు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన అక్రమ మధ్యాన్ని రెవెన్యూ మరియు ఎక్సేంజ్ అధికారుల సమక్షంలో ట్రాక్టర్ తో తొక్కి చడం జరిగింది జి వరప్రసాదరావు తెలిపారు







**శ్రీశైలం సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కర్నూల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూర్ డిఎస్పి రామాంజనేయ నాయక్ ,సూచనల మేరకు నంద్యాల ఎక్సైజ్ %రాజు% ,రాముడు ,శ్రీశైలం సీఐ జి ప్రసాదరావు ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ మోహన్ రెడ్డి మరియు సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, నాను నాయక్ 2024 మరియు 2025 రెండు సంవత్సరాలలో శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన 15 ,నాటు సారాయి కేసులు లో 186 ,లీటర్ల నాటు సారాయిని, 17,కేసులలో పట్టుబడ్డ ఆంధ్ర ప్రదేశ్ మధ్యము,598 బాటిల్స్,11,కేసులలో పట్టుబడ్డ తెలంగాణ ,మధ్యము 599 బాటిల్స్ మొత్తం 43 కేసుల లోని నాటు సారాయి, తెలంగాణ రాష్ట్రం చెందిన మద్యము మరియు ఆంధ్రప్రదేశ్ చెందిన మద్యం1197 లిక్కరుబాటిల్స్ మరియు 186 లీటర్ల నాటు సారాయిని,శ్రీశైలం లోని డంపింగ్ యార్డ్ వద్ద రెవెన్యూ సిబ్బంది పంచాయతీ దారులు సమక్షంలో ట్రాక్టర్ తో తొక్కించి వేయడం జరిగింది

## గంపల వారి కుటుంబాన్ని పరామర్శించిన మురళీ రాజు

ప్రతీ నిరుపేద కుటుంబానికి అండగా మురళీ రాజు





**ప్రత్తిపాడు సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం గ్రామానికి చెందిన గంపల కుమారి కిడ్నీల వ్యాధి తో బాధపడుతున్నారు. వారిని పలకరించి, వారి యోగ క్షేమాలు అడిగి తెలుకుని.. లిఖ నిరుపేద కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, ఆ నిరుపేద కుటుంబానికి ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని దైర్యం కల్పించిన. ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీ కృష్ణం రాజు ఈకార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి దడాల సతీష్ గారు, వైసిపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి వెంకన్న బాబు మాజీ వార్డు నెంబర్ గంపల సత్తిబాబు పలివెల కొండలరావు తాటిపాక కృష్ణ పెద్దింటి లక్ష్మణ్ బలువు బాబీ గంపల జయ గంగరాజు పంచాయతీ వార్డు నెంబర్ గుల్ల ఆనంద్ పలివెల ఈశ్వరరావు ప్రోత ప్రగఢ నాగార్జున గంపల శివ జువ్వల దొరబాబు తాడి పుత్రరావు పోకనాడి వెంకటేశ్వరరావు కేశినేడి సురేష్ నల్లా వెంకటేష్ లు మరియు ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 8 నెలల కొడుకును చంపిన తండ్రి

..... కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు

.... దేవనకొండలో విషాదం



**దేవనకొండ సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం దేవనకొండలో 8 నెలల బాలుడు నీ తండ్రి చంపిన ఘటన గురువారంచోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు దేవనకొండకు చెందిన చాకలి నరేష్ తన 8 నెలల కుమారుని పొలం వద్ద నీళ్ల డ్రమ్ములో ముంచి చంపినట్లు స్థానికులు తెలిపారు. తన భార్య శ్రావణి విచక్షణ రహితంగా కొట్టి చంపడానికి ప్రయత్నించారని,అక్కడ ఉన్న స్థానికులుఆమెనుహాస్పిటల్ తరలించగా, వైద్యులు చికిత్సలు చేసి పరిస్థితి విషమంగా ఉందనివైద్యులు పేర్కొన్నారు.ఘటన స్థలానికి పోలీసులు చేరుకొనిబాలుడు అర్చకు కారణమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కూడా ఆమె భర్త మొదటి భార్యను చంపి జైలుకు వెళ్లారన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మన చేతుల్లోనే మన ఆనందం



మనిషి ఆనందం కోసం వెతకద్దు ఆనందకర జీవితానికి సూత్రం ఆనందంగా జీవించాలని నిర్ణయించుకోవడమే మన చేతుల్లో చేష్టల్లో మన ఆనందం ఉంటుంది ఆందోళన మానుకొని ఆనందమే హద్దుగా ఆలోచనలు సాగితే అభివృద్ధి దృక్పథం పెరుగుతుంది ఆశావహ దృక్పథంతో పనిసాధనలోఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోగలం మనిషి ఒకేసారి అనేక అంశాలపై దృష్టి పెట్టి అపరిమిత కోరికలను ఏకకాలంలో తీర్చుకోవడానికి తాపత్రయపడతాడు అన్ని పనులు అట్టహాసంగా మొదలు పెడతాడు ఏ పని పూర్తి కాదు మనస్ఫూర్తిగా చిన్న చిన్న విషయాలను పై శ్రద్ధ పెట్టి విజయం సాధిస్తే దానివల్ల వచ్చే ఆనందాన్ని మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తాం సంతృప్తి మనలో మరో సంకల్పానికి బీజం వేస్తుంది సృజనాత్మకతను పెంచుతుంది ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆనందంగా ఉండటం అలవాటు చేసుకోవాలి బాహ్య విషయాల్లో ఆనందాన్ని వెతకడం మానండి ఆనందం ఆలోచన అంతా మన అంతర్గత ఆలోచన పరంపరపై మానసిక స్థితిపై ఆధారపడి ఉంటుంది ఏకకాలంలో ఏ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలో గుర్తించండి ఒకే అంశంపై గురిపెట్టండి ఏకాగ్రత శ్రద్ధ శక్తి నిలిపితే పదిరెట్లు ఎక్కువ కృషి చేస్తాం నైపుణ్యం పెరిగి ఉత్పాదక శక్తి సామర్థ్యం ఇనుమడిస్తుంది మనకు అమిత ఆసక్తి కలిగించే అంశాన్ని గుర్తించాలి దానిపైనే గురి పెట్టాలి పట్టుదలతో ప్రగతి సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి సాకులు వెతకద్దు కార్యసాధనకు సమాయాత్తం కావాలి చేసే పనిపై స్థిరంగా ఓపికగా ఉందాం పనిని ప్రేమిద్దాం ప్రతికూల పరిస్థితుల్లో కూడాముందుకు సాగితే అభివృద్ధి దానంతట అదే ధరి చేరుతుంది నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం కరీంనగర్ 9440245771

## ఆ పొదుపు పథకానికి జై కొట్టిన మహిళలు

# దేశంలో ఎన్ని ఖాతాలను ప్రారంభించారంటే



ప్రజల సంక్షేమం, జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వాలు వివిధ పొదుపు పథకాలను అమలు చేస్తాయి. వాటిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తాయి. ముఖ్యంగా పొదుపు అనే ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరం. దాని మీదుగానే వారి జీవన పరిస్థితి ఆధారపడి ఉంటుంది. మహిళల కోసం కేంద్రప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకానికి విపరీతమైన ఆధరణ లభిస్తోంది. దేశ వ్యాప్తంగా సుమారు 4.33 మిలియన్ల మంది దీనిలో చేరారు. 2023 ఏప్రిల్ నెలలో మహిళా సమ్మాన్ పథకం పేరుతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీన్ని ప్రారంభించారు. మహిళా సమ్మాన్ పథకానికి మంచి ఆదరణ లభించిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల లోక్ సభలో వెల్లడించారు. అన్ని రాష్ట్రాల ప్రజలు దీనిలో చేరుతున్నారని తెలిపారు. మహారాష్ట్ర 7,46,223 ఖాతాలతో అగ్రస్థానంలో ఉందన్నారు. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు (2,69,532), ఒడిశా (4,16,989), కర్ణాటక (2,93,007), ఉత్తర ప్రదేశ్ (2,69,532) కొనసాగుతున్నట్టు వెల్లడించారు. వీటి వెనుక పశ్చిమ బెంగాల్ (2,54,777), రాజస్థాన్ (2,22,169), ఆంధ్రప్రదేశ్ (2,11,016), గుజరాత్ (1,55,267), హిమాచల్ ప్రదేశ్ (1,43,704), మధ్యప్రదేశ్ (1,39,506) ఉన్నాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది ఏప్రిల్ లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని పూర్తి పేరు మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం. దీని ద్వారా అధిక వడ్డీ రేటు అందజేస్తారు. ఈ పథకంలో గరిష్టంగా రూ.2 లక్షల వరకూ డిపాజిట్ చేసుకోవచ్చు. ఇది సింగల్ టైమ్ ఇన్వెస్ట్ మెంట్ స్కీమ్. అంటే డబ్బులను ఒకేసారి డిపాజిట్ చేసేయాలి. ఈ పథకం కాలపరిమితి రెండేళ్లు ఉంటుంది. మెచ్యూరిటీ తర్వాత మీ పెట్టుబడికి వడ్డీని కలిపి అందజేస్తారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ లెక్కగడతారు. మహిళా సమ్మాన్ పథకం 2025 మార్చి వరకూ మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీనిలో డిపాజిట్లకు ప్రస్తుతం 7.50 వడ్డీ అందజేస్తున్నారు. మహిళలు తమ పేరుమీద, లేకపోతే తన మైనర్ బాలిక పేరు మీద ఖాతా తీసుకోవచ్చు. ఈ పథకంలో కనీసం వెయ్యి రూపాయలను ఇన్వెస్ట్ చేసుకోవచు. ఉదాహరణకు మహిళా సమ్మాన్ పథకంలో రూ.రెండు లక్షలు పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ తర్వాత రూ.2.32 లక్షలు చేతికి వస్తాయి. రెండేళ్లలో 32 వేల రూపాయల వడ్డీ అందుతుంది. మధ్యలో ఖాతాను మూసివేయడానికి వీలుండదు. అయితే అత్యవసర సమయంలో మాత్రం మినహాయింపు ఇస్తారు. ఈ పథకంలో చేరడానికి వయో పరిమితి లేదు. దేశంలోని మహిళలందరూ అర్హులే. ఒకరు ఎన్ని ఖాతాలైనా ప్రారంభించవచ్చు. వీటికి పరిమితి లేదు. అయితే మూడు నెలలకు ఒక్కసారి మాత్రమే తీసుకునే అవకాశం ఉంటుంది. మహిళలకు ఆర్థికంగా మద్దతు ఇచ్చేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఎలాంటి రిస్క్ లేకుండా ఆదాయాన్ని కోరుకునేవారికి చాలా ఉపయోగంగా ఉంటుంది.

## గోల్డ్ లవర్స్‌కు గోల్డెన్ న్యూస్

# భారీగా తగ్గిన బంగారం ధర తులం ఎంతంటే



బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత మూడు రోజులుగా భారీగా తగ్గుతున్నాయి. గోల్డ్ లవర్స్‌కి ఇది నిజంగానే గోల్డెన్ న్యూస్ అండీ..! మరి లేట్ ఎందుకు హైదరాబాద్‌లో తులం బంగారం ఎంతుందంటే. బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్‌టైమ్ హై రికార్డులతో హొరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. వరుసగా మూడు రోజుల నుంచి బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. 24 క్యారెట్ల బంగారంపై సుమారు రూ. 2410 మేరకు తగ్గింది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. అటు వెండి ధరలు కూడా గత మూడు రోజుల్లో రూ. 2600 మేరకు తగ్గాయి. హైదరాబాద్‌లో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 77వేల 230 రూపాయలు పలుకుతోంది. అలాగే, 22 క్యారెట్ల గోల్డ్ రేట్ 70వేల 790గా ఉంది. ఇక, వెండి ధర కూడా తగ్గి.. ప్రస్తుతం కిలో వెండి 97వేల 900 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,380గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,940గా ఉంది. అటు ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,230గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,790గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు. బంగారం కొనుగోలు చేసే ముందు ఒకసారి ధరలు చెక్ చేసుకోవడం బెటర్. ఇక లేటెస్ట్ బంగారం ధరలను తెలుసుకోవడానికి, మీరు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## ఐపీఓ బాటలో ఆ పది కంపెనీలు

# రూ. 20 వేల కోట్ల సేకరణే టార్గెట్





ఇటీవల కాలంలో పెట్టుబడుల సేకరణకు టాప్ కంపెనీలన్నీ ఐపీఓల బాట పడుతున్నాయి. ముఖ్యంగా పెద్ద మొత్తంలో పెట్టుబడుల సేకరించాలనుకునే కంపెనీలకు ఐపీఓలకు వెళ్లడమే మంచి మార్గంగా మారిందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్‌లో దాదాపు ఓ పది కంపెనీలు ఐపీఓలకు వెళ్లనున్నాయి. ఐపీఓల్లో పెట్టుబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. సూపర్‌మార్ట్ మేజర్ విశాల్ మెగా మార్ట్, బ్లాక్‌స్టోన్ యాజమాన్యంలోని డైమండ్ గ్రేడింగ్ సంస్థ ఇంటర్నేషనల్ జెమ్మోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ (ఇండియా) లిమిటెడ్‌తో సహా కనీసం 10 కంపెనీలు డిసెంబర్‌లో ఐపీఓల ద్వారా రూ. 20,000 కోట్లను సమీకరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఎడ్యుకేషన్-ఫోకస్డ్ ఎన్‌బీఎఫ్‌సీ అవన్సే ఫైనాన్షియల్ సర్వీసెస్, టీపీజీ క్యాపిటల్-బ్యాక్డ్ సాయి లైఫ్ సైన్సెస్, హాస్పిటల్ చైన్ ఆపరేటర్ పారాస్ హెల్త్‌కేర్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ కూడా డిసెంబర్‌లో తమ ఐపీఓలను ప్రారంభించాలని యోచిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఐపీఓలు వివిధ రంగాలు, డీల్ పరిమాణాలలో విస్తరించి ఉంటాయి. తాజా సమస్యలతో పాటు అమ్మకానికి ఆఫర్‌లు రెండింటినీ కలిగి ఉంటాయి. ఇటీవల ఎన్నికల తర్వాత ఐపీఓ కార్యకలాపాలు, నిధుల సేకరణ ప్రయత్నాలను పెంచే సానుకూల మార్కెట్ సెంటిమెంట్‌ను సృష్టించాయని నిపుణులు చెబుతున్నారు. 2024 ఐపీఓలకు బలమైన సంవత్సరంగా ఉన్నప్పటికీ ఈ ఏడాది ద్వితీయార్థంలో ఐపీఓ మార్కెట్ కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొందని చెబుతున్నారు. ఎన్నికల తర్వాత గ్రే మార్కెట్ మళ్లీ యాక్టివ్‌గా మారడంతో ఐపీఓల రంగం కొంత ఊపందుకుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. విశాల్ మెగా మార్ట్ రూ. 8,000 కోట్ల ఐపీఓను ఓపెన్ చేయాలని చూస్తోంది. ఈ కంపెనీ పూర్తిగా ప్రమోటర్ సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పీ ద్వారా షేర్ల ఆఫర్-ఫర్-సేల్ (ఓఎఫ్ఎస్)గా ఉంటుంది. జెమ్మోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ ఐపీఓ ద్వారా రూ.4,000 కోట్లపై దృష్టి సారిస్తోంది. ప్రారంభ వాటా విక్రయం బ్లాక్‌స్టోన్ అనుబంధ సంస్థ బీసీపీ ఏసియా టాప్‌కో ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్ ద్వారా రూ. 1,250 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూతో పాటు రూ. 2,750 కోట్ల విలువైన ఓఎఫ్ఎస్ కలయికతో సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అవన్సే ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ. 3,500 కోట్ల ఐపీఓను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది విక్రయించే వాటాదారుల ద్వారా రూ. 1,000 కోట్ల వరకు ఈక్విటీ షేర్లు, రూ. 2,500 కోట్ల వరకు ఓఎఫ్ఎస్‌లను కలిగి ఉంటుంది. ప్రైవేట్ ఈక్విటీ మేజర్ వార్‌బర్గ్ పింకస్‌కు అనుబంధంగా ఉన్న ఆలివ్ వైన్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ ద్వారా ప్రమోట్ చేసిన కంపెనీ భవిష్యత్తు అవసరాల కోసం తన మూలధన స్థావరాన్ని పెంచుకోవడానికి నిధులను ఉపయోగించాలని ప్రతిపాదించింది.

## పిల్లలకు పోషకాహారాలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి..

-ప్రిన్సిపాల్ శ్రీనివాస్..

-శ్రీ చైతన్య లో గ్రాండ్ పేరెంట్స్ న్యూట్రిషన్స్ డే సెలబ్రేషన్స్..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్: 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పేరెంట్స్, న్యూట్రిషన్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. పిపిటి ఇంచార్జ్, కోఆర్డినేటర్ శ్రీవిద్య మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ ఆరోజుల్లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తయారు చేసే వారన్నారు. నేటి రోజుల్లో పిల్లలు, యువత పోషకాహారం ఉన్న ఆహారం తీసుకోకపోవడంతో రోగాల బారిన పడుతున్నారన్నారు. పోషకాహారాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ న్యూట్రిషన్ ఫుడ్ ను తయారుచేసి చూపించారు. గ్రాండ్ పేరెంట్స్ కు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం మహిపాల్ రెడ్డి, పి పి టి ఉపాధ్యాయులు నిఖిత, స్వర్ణ రేఖ, ప్రవళిక, శ్రీజ, లావణ్య, రాధిక, విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

## వర్షానికి విరిగి పడిన కొండ చరియలు

తప్పిన ప్రమాదాలు...

పట్టించుకోని ఆలయ అధికారులు..





**బేతంచర్ల సెప్టెంబర్ 11 (అఖండ భూమి న్యూస్)** : మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి ఆలయంలో కొండ చరియాలు గురువారం సాయంత్రం వర్షం ఎక్కువ రావడం వల్ల విరిగిపడ్డాయి.. ఆ సమయంలో ఆ ప్రాంతంలో భక్తులు ఎవరు లేకపోవడం వల్ల మరియు దేవస్థాన సిబ్బంది మైకులో వర్షం పడుతున్నది భక్తులు జాగ్రత్తగా ఉండండి ఆయన హెచ్చరించడం వల్ల ప్రమాదము తప్పినది. గతంలో అమ్మవారి ఆలయా నిర్మాణం కోసము కొండను కొద్దిగా తొలగించారు. అయితే పూర్తి స్థాయిలో తొలగించకపోవడం వలన వర్షాకాలంలో అప్పుడప్పుడు కొండచరియలు విరిగి పడుతున్నాయి. ఈ విషయాన్ని ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారిని దృష్టికి తీసుకెళ్లగా ఇంకా కొద్దిగా కొండను తొలగించవలసిన అవసరము ఉన్నదని అందుకొరకు ప్లాను ఎస్టిమేషన్లు తయారు చేయమని ఇంజనీరింగ్ సిబ్బందిని కోరడం జరగగా ఇంజనీరింగ్ సిబ్బంది వారు కూడా ప్లాన్ ఎస్టిమేషన్ తయారుచేసి ఇచ్చి ఉన్నారు. వాటి ఆధారంగా శ్రీయుత కమిషనర్ దేవాదాయ శాఖ వారి యొక్క అనుమతులు తీసుకొని దేవాదాయ చట్ట ప్రకారంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపి ఉన్నారు..

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559